
ISO 9001 COMPANY
Sterling
M :9100100959
:9573020870
SRI VENKATESHWARA PUMPS & MOTORS
Authorised Dealers for Sterling Addison
All Type Of Motors Repairing, Lifting & Fitting
SALES & SERVICES
Allwyn 'X' Road, Miyapur, Hyderabad - 500 049.

# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY
CELL 9665624338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 294, పేజీలు - 08
సోమవారం, ఫిబ్రవరి 5, 2024 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam, Tirupati



# తెలంగాణ బీజేపీలో ఎంపీ సీట్లపై పీటముడి

## - హైకమాండ్ కూడా చేతులెత్తేస్తోందా.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బీజేపీలో ఎంపీ టిక్కెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉంది. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో 10 ఎంపీ సీట్లు గెలవాలని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దిశానిర్దేశం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగా అభ్యర్థుల ఖరారులో జాప్యం జరగకుండా చూస్తామన్నారు కానీ ఇంత వరకూ అభ్యర్థులపై కసరత్తు ప్రారంభించలేకపోయారు. దీనికి కారణం పోటీ తీవ్రంగా ఉండటమే. బీజేపీ సిట్టింగ్ ఎంపీలు స్థానాలు (సికింద్రాబాద్, కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్) మినహాయిస్తే, మల్కాజ్‌గిరితో పాటు జహీరాబాద్, మెదక్, చేవెళ్ల, మహబూబ్‌నగర్ ఎంపీ టికెట్ల కోసం నాయకులు పెద్దఎత్తున పోటీ పడుతున్నారు.

### టిక్కెట్ల కోసం సీనియర్ నేతల పోటాపోటీ

మెదక్ నుంచి పోటీకి తాను సిద్ధమైనట్టు దుబ్బాక మాజీ ఎమ్మెల్యే ఎం. రఘునందన్‌రావు ఇప్పటికే ప్రకటించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పేరు కూడా పరిశీలనలో ఉంది. అయితే ఆయన ఇటీవలే రాజ్యసభ ఎంపీగా ఎన్నికయ్యారు. అందుకే ఆయన పోటీ చేయకపోవచ్చన్న అభిప్రాయం వినిపిస్తోంది. మెదక్ సీటు కోసం ఇతర పార్టీలకు చెందిన కొంత మంది బీజేపీ పెద్దలతో మాట్లాడుతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. చేవెళ్ల నుంచి పోటీకి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి సై అంటున్నారు. ఆయనకు పోటీ పెద్దగా లేదు కానీ మాజీ మంత్రి దేవేందర్ గౌడ్ కుమారుడు వీరేందర్ గౌడ్ ప్రయత్నిస్తున్నారు. ఆయన గతంలో చేవెళ్ల నుంచి టీడీపీ తరపున పోటీ చేశారు. ఇక భువనగిరి సీటు తనకే వస్తుందనే ధీమాతో మాజీ ఎంపీ డా.బూరనర్సయ్యగౌడ్ ఉన్నారు. అయితే గత ఎన్నికల్లో పోటీచేసిన భువనగిరి జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రావు కూడా పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. మహబూబాబాద్ టికెట్‌కు తేజావత్ రామచంద్రునాయక్, హుస్సేన్‌నాయక్, దిలీప్‌నాయక్ పోటీ పడుతున్నారు.

### ఖమ్మం నుంచి కూడా పోటీకి పలువురు సీనియర్ల పోటీ

బీజేపీ తరపున ఖమ్మం నుంచి పోటీ చేసేందుకు పలువురు సీనియర్లు ప్రయత్నిస్తున్నారు. పొంగులేటి సుధాకర్‌రెడ్డి పేరు వినిపిస్తున్నా ఆయన పోటీ చేస్తారా లేదా అన్నదానిపై స్పష్టత లేదు. పార్టీ జిల్లా అధ్యక్షుడు రంగాకిరణ్, గల్లా సత్యనారాయణ, గరికపాటి మోహన్‌రావు పేర్లు కూడా వినిపిస్తున్నాయి. ఇటీవల ఆరెస్సెస్ నుంచి పార్టీలో చేరిన వినోద్ రావు కూడా పోటీ చేయాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు. నల్లగొండ నుంచి గత ఎన్నికల్లో జితేంద్ర పోటీ చేశారు. అయితే వచ్చే ఎన్నికల్లో మళ్లీ ఆయనకు అవకాశం లేదని రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు డా.జి.మనోహర్‌రెడ్డి కూడా ఇక్కడి నుంచి పోటీకి ఆసక్తి కనబరుస్తున్నారు. పెద్దపల్లి నుంచి ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి సోగల కుమార్‌కు మళ్లీ పోటీకి అవకాశం దక్కవచ్చునని చెబుతున్నారు. మహబూబ్‌నగర్ సీటు విషయానికొస్తే బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ, మాజీ ఎంపీ ఏపీ జితేందర్‌రెడ్డి, బీసీ కమిషన్ మాజీ సభ్యుడు టి.ఆచారి ప్రయత్నాల్లో ఉన్నారు. మహబూబ్ నగర్ సీటు పరిస్థితి హైకమాండ్‌కు తీర్చలేని పంచాయతీగా మారే అవకాశం కనిపిస్తోంది.

### మల్కాజిగిరి కూడా హైకమాండ్‌కు సమస్యే

మల్కాజ్‌గిరి లోక్‌సభ

6లో

# అరెస్టు చేసినా తలవంచను

## - బీజేపీపై అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ఆమ్ ఆద్మీ పార్టీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. తనను బీజేపీలో చేరాలని బలవంతం చేసినట్లు వ్యాఖ్యానించారు. తనను జైలుకు పంపినా తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు ఆగవని ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. పాఠశాలల నిర్మాణం, ప్రజలకు ఉచిత వైద్యం అందించడం వంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ నిలిచిపోవని చెప్పారు. ఢిల్లీలోని కిరారీలో రెండు పాఠశాలల భవనాలకు శంఖుస్థాపన చేసిన సందర్భంగా కేజ్రీవాల్ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. పాఠశాలలు కట్టినందుకే మనీశ్సిసోడియాను జైలులో పెట్టారని, మొహల్లా క్లినిక్లు కట్టినందుకే సత్యేందర్ జైన్‌ను కారాగారానికి పంపించారని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. తాము బీజేపీలో చేరాలని ఆ పార్టీ

6లో



# ఆమ్రపాలికి కీలక బాధ్యతలు

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్(హెచ్‌జీసీఎల్) మేనేజింగ్ డైరెక్టర్, అవుటర్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు డైరెక్టర్ అదనపు బాధ్యతలను కె.ఆమ్రపాలికి అప్పగించారు. ప్రస్తుతం ఆమె హెచ్‌ఎండీఏ జాయింట్ కమిషనర్ గా ఉన్నారు. ఈమేరకు పురపాలక, పట్టణాభివృద్ధి

6లో

# ఎవడు ఏందో.. తేల్చుకుందాం రా

- ఈ జల దోపిడీకి కారణం కేసీఆర్, హరీష్ రావు
- కుంటిసాకులు చెప్పకుండా చర్చకు రావాలని పిలుపు
- ఎవడు ఏం చేశాడో తేల్చుకుందాం అన్న రేవంత్
- కేసీఆర్‌కు రేవంత్ ఓపెన్ ఛాలెంజ్

**మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు వారు చేసిన పాపాలను కప్పిపుచ్చి కాంగ్రెస్ పై అబద్ధపు ప్రచారం చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కృష్ణా ప్రాజెక్టుల అంశంపై ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు.**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. కేంద్రానికి ప్రాజెక్టుల అప్పగింతపై రాష్ట్రంలో నెలకొన్న అపోహలు, ఆందోళనలపై క్లారిటీ ఇచ్చేందుకు పెట్టిన ప్రెస్ మీట్‌లో రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కంటే తెలంగాణ ఏర్పాటైన తర్వాత కేసీఆర్ హయాంలోనే రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని రేవంత్ ఆరోపించారు. తెలంగాణకు రావాల్సిన నీటికి ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసిందే మాజీ సీఎం కేసీఆర్ అని పేర్కొన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన పాపాలను కాంగ్రెస్ సర్కారుపై నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారంటూ ధ్వజమెత్తారు. ఒకానొక సందర్భంలో పత్రికా భాషలో వాడలేని

6లో

# ముగిసిన కేబినెట్ భేటీ

## - కీలక హామీలకు ఆమోదం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ మంత్రివర్గ సమావేశం ఆదివారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా కొన్ని కీలక నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వాహనాల నెంబర్ ప్లేట్‌లలో టీఎస్‌కు బదులుగా టీజీగా మారుస్తూ క్యాబినెట్ ఆమోదం తెలిపింది. అలాగే 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్ పథకాలకు కూడా మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపింది. తెలంగాణ తల్లి రూపురేఖల్లోనూ మార్పులు చేయనున్నారు. కేబినెట్ తీసుకున్న ఈ నిర్ణయాలను మంత్రులు శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీ నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్నాయని తెలిపారు. బడ్జెట్ సమావేశాల గవర్నర్ ప్రసంగానికి కేబినెట్ ఆమోదం తెలిపిందని చెప్పారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రూ.500 గ్యాస్ సిలిండర్ హామీలకు, 'జయ జయహే తెలంగాణ' గేయాన్ని రాష్ట్ర గేయంగా మంత్రివర్గ సమావేశం ఆమోదం తెలిపిందన్నారు. తెలంగాణ తల్లి విగ్రహంతో పాటు

6లో

# వైజాగ్ రైల్వే జోన్ ప్రకటించినా ఎందుకు సాకారం కావడం లేదు

## - తప్పు కేంద్రానిదా.? రాష్ట్రానిదా.?



అమరావతి (ప్రశ్న న్యూస్) విశాఖ కేంద్రంగా రైల్వే జోన్ ఏర్పాటుపై ఇప్పటికీ స్పష్టత లేదు. లోక్‌సభలో గురువారం 2024-25 మధ్యంతర బడ్జెట్ సందర్భంగా రైల్వే శాఖ మంత్రి వైష్ణవ్ మాట్లాడుతూ దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు రాష్ట్ర ప్రభుత్వమే స్థలం చూపకుండా మోకాలడ్డుతోంది. వివాదం లేని భూమి ఇస్తే జోన్ పనులు ప్రారంభిస్తామని కేంద్ర మంత్రి చెప్పారు. వెంటనే ఏపీ ప్రభుత్వం తరపున కలెక్టర్ ప్రకటన చేశారు స్థలం రెడీగా ఉందని ఇస్తామన్నా రైల్వే అధికారులు రావడం లేదని చెప్పారు. దీంతో గందరగోళం ఏర్పడింది. ఒకరిపై ఒకరు చెప్పుకోవడమే కానీ ఎందుకు చర్చించుకుని ఉత్తరాంధ్ర ప్రజల స్వప్నాన్ని సాకారం చేయడం లేదన్న ప్రశ్న వస్తోంది.

### రైల్వే జోన్ ప్రకటించినా చిన్న పని కూడా ప్రారంభించని కేంద్రం

పనులు కూడా ప్రారంభిస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు తాత్కాలిక కార్యాలయాన్ని ఏర్పాటు చేయలేదు. నామమాత్రపు సిబ్బందినీ కేటాయించలేదు. సాధారణంగా ఏ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలన్నా తాత్కాలిక ప్రాతిపదికన కొన్ని ఏర్పాట్లు , కొంత పనులు చేసుకుంటారు. ఈ దిశలో ఒక్క అడుగుకూడా వేయని కేంద్ర ప్రభుత్వం

6లో

# వస్తాం.. నీకు దిమ్మతిరిగే సమాధానం చెప్తాం

## - రేవంత్ ఛాలెంజ్‌కు హరీశ్ కౌంటర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు మాజీ సీఎం కేసీఆర్ రావాలి కుంటిసాకులు చెప్పి తప్పించుకోవద్దు ప్రాజెక్టులపై ఎంతసేపైనా చర్చిద్దాం ఎవరు అన్యాయం చేశారో తేల్చుకుందాం అంటూ సీఎం రేవంత్ రెడ్డి విసిరిన సవాలుకు మాజీ మంత్రి హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. ప్రాజెక్టులపై అసెంబ్లీలో చర్చ పెట్టాలని కచ్చితంగా సమావేశాలకు వస్తామని దిమ్మతిరిగే సమాధానం చెప్తామంటూ హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసి చర్చకు పెడితే ప్రిపేర్ కాలేదని కాంగ్రెస్ తప్పించుకుందని ఎద్దేవా చేశారు. తాము అలా కాదని ధైర్యంగా చర్చకు వస్తామన్నారు. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎలా మాట్లాడారో ఇప్పుడూ అలాగే మాట్లాడుతున్నారని కామెంట్ చేశారు హరీశ్. ఎల్బీ నగర్

6లో

# సర్దుబాటుపై వచ్చేసిన క్లారిటీ.. సర్దిచెప్పడమే తరువాయి

- ముగిసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ భేటీ
- మూడు గంటలపాటు సాగిన సమావేశం
- పొత్తుల లెక్కలపై కుదిరిన క్లారిటీ



అమరావతి (ప్రశ్న న్యూస్) ఉండవల్లిలోని చంద్రబాబు నివాసంలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ మధ్య భేటీ ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం చంద్రబాబు ఇంటికి వచ్చిన పవన్ కళ్యాణ్ సుమారు మూడుగంటల పాటు చంద్రబాబుతో వివిధ అంశాలపై చర్చించారు. సీట్లు సర్దుబాటు, ఏయే స్థానాల్లో ఎవరు పోటీ చేయాలి, అసంతృప్తులకు నచ్చజెప్పడం ఎలా వంటి అంశాలపై ఇరువురు నేతలు మూడు గంటలపాటు చర్చించారు. మొత్తానికి రెండు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటుపై ఆదివారం నాటి భేటీలో ఓ క్లారిటీ

6లో

# ఏపీలో రైతులకు జగన్ సర్కార్ శుభవార్త

- ఇన్‌పుట్ సబ్సిడీపై క్లారిటీ
- అకౌంట్‌లలోకి డబ్బులు
- అధికారులతో సమీక్షలో సీఎస్



అమరావతి (ప్రశ్న న్యూస్) వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తే గ్రామాల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగిన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో ఆయన విపత్తుల నిర్వహణ, పంచాయతీరాజ్,

6లో

# నిర్మాణం నుంచి నిర్వహణ వరకూ అన్నీ లోపాలే

- ఆగమేఘాలపై బిల్లుల చెల్లింపు
- మేడిగడ్డ బ్యారేజ్‌పై విజిలెన్స్ రిపోర్ట్‌లో సంచలన విషయాలు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో సంచలనంగా మారిన మేడిగడ్డ బ్యారేజ్ డ్యామేజ్ విషయంలో విచారణ చేస్తున్న విజిలెన్స్ శాఖ ప్రభుత్వానికి ప్రైమరీ రిపోర్ట్ అందించింది. మంత్రి ఉత్తమ్ కుమార్‌కు విజిలెన్స్ డీజీ రాజీవ్ రతన్ నివేదిక అందించారు. కాగా ఈ రిపోర్టులో సంచలన విషయాలు వెల్లడించినట్టు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టు విషయంలో ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరించినట్టు అధికారులు తెలిపారు. బ్యారేజీ నిర్మాణం నుంచి నిర్వహణ వరకూ అన్నీ లోపాలే ఉన్నట్టుగా రిపోర్టులో వెల్లడించారు. మరోవైపు కాంట్రాక్ట్ కంపెనీకి ఉద్యోగులుగా ప్రభుత్వ ఉద్యోగులు పని చేసినట్టుగా అధికారులు పేర్కొన్నారు. 2019లో బ్యారేజీని ప్రారంభించగా

6లో

## ఇసుక లారీలలో అవకతవకలు లేవు

**- ప్రాజెక్ట్ ఆఫీసర్ దశరథం**



**నల్లగొండ (ప్రశ్న న్యూస్)** తెలంగాణా రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పోరేషన్ ఉన్నతస్థాయి అధికారుల ఆదేశాలు మేరకు ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఇసుక లారీ లను ప్రాజెక్టు ఆఫీసర్ ఆధ్వర్యంలో ఇబ్బంది నకిరేకల్ వద్ద మంగళవారం ఉదయం తనికిలు నిర్వహించగా ఎలాంటి అవకతవకలు లేవని అధికారులు నిర్ధారించారు.

## కటాటే పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు పంపిణీ



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** మెదక్ జిల్లాఎవరెస్ట్ మార్షల్ ఆర్ట్ ఆధ్వర్యంలో స్థానిక వెస్లీ గ్రౌండ్లో ఆదివారం నాడు కరాటే బెల్ట్ పరీక్ష నిర్వహించారు. పోటీల్లో సుమారు 25 మంది తర్ఫీదు పొందిన కరాటే విద్యార్థులకు ఎల్లో,ఆరెంజ్,గ్రీన్ సర్టిఫికెట్లను అందజేసినట్లు యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్ తెలిపారు. ఈకార్యక్రమంలో కరాటే గ్రాండ్ మాస్టర్ గాజుల మహేష్ కుమార్ కరాటే ఇన్స్ట్రక్టర్ స్వప్నలు మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో అమ్మాయిలతో పాటు మహిళలకు కూడా ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలని సూచించారు.ఈవిద్య వల్ల శారీరక దారుఢ్యం పెంపొందించడం తోపాటు, యువకులు మానసిక ఉల్లాసంగా ఉంటారని ఆయన వారు పేర్కొన్నారు.బెల్ట్ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మెదక్ ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు యూత్ ఐకాన్ లీడర్ భువన్ కుమార్ చేతుల మీదుగా బెల్టు సర్టిఫికెట్లను అందజేశారు.ఈపరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినజువేరియా,బుష్రా, సహస్ర, విఘ్నేశ్వరి, శ్రీనిత్యలకు డబల్ ప్రమోషన్తోఉత్తీర్ణులయ్యారు. తమ పాఠశాల విద్యార్థినీలు కరాటే పరీక్షలో బెల్ట్ సర్టిఫికెట్లు సాధించాడం పట్ల ప్రధానో పాధ్యాయురాలు రేఖా ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా పంచాయతీ పాలకవర్గం వీడ్కోలు సమావేశం



**మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్)** గ్రామ పంచాయతీల సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల పదవీకాలం ముగియడంతో కౌడిపల్లి మండలం రాజిపేట పాలకవర్గం వీడ్కోలు సమావేశం ఆదివారం గ్రామపంచాయతీలో ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన వినాయక యూత్ అధ్యక్షుడు, మెదక్ జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ గాండ్ల కృష్ణ, యూత్ జనరల్ సెక్రెటరీ భాషయ్య, యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సర్పంచ్ ఉప సర్పంచ్లను వార్డ్ మెంబర్లను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సర్పంచ్ లింగం గౌడ్ మాట్లాడుతూ పదవి కాలంలో చేసిన పనులను అభివృద్ధిని గుర్తు చేసుకుని ప్రజల అభివృద్ధి కోసం గ్రామ అభివృద్ధి కోసం పనిచేసినప్పుడే గుర్తింపు వస్తుందన్నారు. రాజకీయాలకు అతీతంగా గ్రామం అభివృద్ధి చేసినప్పుడే వ్యక్తికి మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగం గౌడ్, ఉప సర్పంచ్ మాధవి శివ, వార్డు మెంబర్లు మన్నె ప్రవీణ్, యాద గౌడ్, భగవంతు గౌడ్, గ్రామస్తులు బాంచ నాగభూషణం,గణేష్ గౌడ్, అశోక్ గౌడ్, మన్నె కుమార్, ప్రభాకర్, వెంకటేశం గౌడ్, సత్యనారాయణ, యాద గౌడ్ గ్రామస్తులు ఉన్నారు.

## గ్రామ శాఖ అధ్యక్షున్నికి మెరుగైనవైద్యం అందించాలని డాక్టర్ను కోరిన పుట్ట మధు



**మంథని( ప్రశ్నన్యూస్)** మంథని నియోజకవర్గానికి చెందిన కమాన్పూర్ మండలంలోని పెంచికల్పేట గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎద్దు రాజయ్య కరీంనగర్ లోని SRR హాస్పిటల్లో చికిత్స పొందుతున అతనిని పరామర్శించిన పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ తదితరులు ఉన్నారు.

## గోవర్ధనగిరిలో సమ్మక్క సారలమ్మ జాతరకు ఏర్పాట్లు

**- తండ్రి జ్ఞాపకార్ధం సీసీ రోడ్డు నిర్మాణం : సదానందాచారి**



**సిద్దిపేట (ప్రశ్న న్యూస్)** తన తండ్రి వడ్ల కందారపు మహదేవ్ చారి జ్ఞాపకార్థం కుమారుడు సదానందాచారి గోవర్ధనగిరిలో వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర పురస్కరించుకుని రోడ్ వేయించారు. శుక్రవారం రోడ్డు నిర్మాణ పనులకు ఆయన కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం సదానందాచారి మాట్లాడుతూ...తెలంగాణ లో సమ్మక్క సారలమ్మ జాతర ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంటుందన్నారు. ఈ జాతరకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తగిన సదుపాయాలు కల్పిస్తుందన్నారు.అమ్మవార్లకు దర్శించుకుని ఇక్కడ మొక్కుకుంటే కోరిన కోరికలు నెరవేర తాయని ఇక్కడికి వచ్చే భక్తులకు అపార నమ్మక మని తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవ్వకుండా తన వంతుగా సొంత డబ్బుతో సిసి రోడ్ వేయిస్తున్నట్లు ఆయన చెప్పారు. జాత రకు భక్తులు అధిక సంఖ్య లో తరలి వచ్చి అమ్మవా రి ఆశీస్సులు పొందాలని సదానందచారి కోరారు

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** కొండాపూర్ డివిజన్ పరిధిలో గల శ్రీనివాస నగర్ లో శారద హైస్కూల్ నందు స్టార్ హాస్పటల్ సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు.ఈ శిబిరంలో ఎత్తు,బరువు,రక్తపోటు,షుగర్,పల్స్, కంటి దంత,బిఎండి పరీక్షలతో పాటు ఈ.సీ.జీ. మొదలగు పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ తహ జబీన్ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ తేజస్వి దంత వైద్యురాలు డాక్టర్ సుమన్ ఆప్తమాలజిస్ట్,నేత్రాలయ కంటి వైద్యశాల వైద్య సేవలను అందించారు.ఉచిత వైద్య శిబిరంలో సుమారు 105 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ మారిన జీవనశైలిలో పర్యావరణంలో వస్తున్న అనేక మార్పులవల్ల మానవులు అనేక వ్యాధులకు గురవుతున్నారని అన్నారు.ఆరోగ్యమే మహాభాగ్యం కావున కొన్ని జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యం మన చేతుల్లోనే ఉంటుందని తెలిపారు.ప్రతి ఒక్కరు రోజు వ్యాయామం,మెడిటేషన్,యోగ,ధ్యానము,నడక, కనీసం 40 నిమిషాలు చేయాలన్నారు. సాధ్యమైనంత వరకు తాజా ఆకుకూరలు, సీజనల్ ఫ్రూట్స్, పాలు,చేపలు,గ్రుడ్లు,తృణధాన్యాలు,డ్రై ఫ్రూట్స్, వంటి పౌష్టికాహారం తీసుకొని, ఆరోగ్యం కాపాడుకోవాలని తెలిపారు. అనారోగ్యంగా ఉంటే, అశ్రద్ధ చేయకుండా, వెంటనే వైద్యులను సంప్రదించి సూచనలు, సలహాలు పాటించి ఆరోగ్యాన్ని సంరక్షించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బంద నరేంద్రబాబు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నయ్య చౌదరి,వాణి సాంబశివరావు సుబ్రహ్మణ్యం కామేశ్వరరావు,రాజు గౌడ్, హాస్పిటల్స్ ప్రతినిధి జాకీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## రామగుండానికి వచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన సంధ్యారాణి




**మంథని( ప్రశ్న న్యూస్ )** రామగుండంలోని గోదావరిఖనికి విచ్చేసిన బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన రామగుండం బీజేపీ కంటెస్టెంట్ ఎమ్మెల్యే కందుల సంధ్యరాణి మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## సనాతన ధర్మం మానవాళిని కాపాడుతుంది

**- వేద పండితులు మదన గోపాల్ శర్మ, దుద్దిల్ల మారుతి**



**మంథని( ప్రశ్న న్యూస్ )** సనాతన ధర్మాన్ని కాపాడుకుంటే అది మానవాళిని రక్షిస్తుందని ప్రముఖ వేద పండితులు నల్లగొండ మదన గోపాల్ శర్మ దుద్దిల్ల మారుతి అన్నారు. మంథని మునిసిపాలిటీ పరిధిలోని బోయినపేట గొల్లగూడెంలోని శ్రీ బలవీర్ హనుమాన్ దేవాలయంలో గత మూడు రోజులగా నిర్వహిస్తున్న సుందరాకాండ పారాయణం ఆదివారం ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోయినపేటలోని శ్రీ బలవీర హనుమాన్ దేవాలయం ఎంతో ప్రాముఖ్యత కలిగినదని ఈ దేవాలయంలో ఇంతటి అద్భుతమైన కార్యక్రమాన్ని మూడు రోజులపాటు నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. చివరి రోజైన ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు దేవత పూజ, మూలమంత్ర హవనము పూర్ణాహుతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మంథని వేద బ్రాహ్మణ పండితులు నల్లగొండ మదన గోపాల శర్మ, బ్రహ్మశ్రీ మారుతి, ఒజ్జల గణేష్ మార్వాక ప్రశాంత్ శర్మ, దుద్దిళ్ల సంతోష్ శర్మ వేదమంత్రాలతో కార్యక్రమాన్ని ముగించారు. మూడు రోజులపాటు రాత్రి సమయంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో భగవత్ కార్యక్రమం నిర్వహించిన గొల్లగూడెం శ్రీ బలవీరు హనుమాన్ దేవస్థాన నిర్వాహకులు మిరియాల శ్రీనివాస్ పర్శవేనా మోహన్, పర్షవేణ ఓదెలు, పర్శవేన సతీష్ సహకరించిన దాతలకు, వేద పండితులకు సనాతన ధర్మ ప్రచార సమితి పక్షాన శ్రీ గౌతమేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు మేడగోని రాజమౌళి గౌడ్ అభినందించారు. మంత్రపురి వేదాలకు నిలయం ఈ పట్టణంలో ప్రతినిత్యం బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు చెప్పినట్టు దేవాలయంలో హెూమాలు దైవ ప్రార్థనలు మానవసేవే మాధవసేవ కార్యక్రమాలు ప్రతినిత్యం ఏదో ఒక దేవాలయంలో జరుగుతూనే ఉంటాయి.

## ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



**ధర్పల్లి(ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ధర్పల్లి ఎస్ఐ వంశీకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ కార్యక్రమం చేపట్టారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా నెంబర్ ప్లేట్ లేకుండా ప్రయాణం చేస్తున్న టు వీలర్లను వాటినీ ఆపి యజమానులకు వాహనాల ముందు వెనుక రిజిస్ట్రేషన్ నంబర్లు లేకపోవడం వల్ల అసాంఘిక చర్యలు జరిగే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రతి వెహికల్ కు నంబర్ ప్లేట్ తప్పనిసరి వారికి మోటార్ సైకిల్ యజమానులకు మళ్లీ ఇలాగే నెంబర్ లేకుండా రోడ్డుపై తిరిగితే బండి సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకోబడును అని ధర్పల్లి ఎస్సై వంశీకృష్ణ రెడ్డి వారికి హెచ్చరికలు జారీ చేశారు. తాము నడుపుతున్న మోటార్ సైకిల్ లకు ఆర్టీవో ద్వారా వచ్చిన నంబర్ ప్లేట్ తప్పనిసరి అని చెప్పారు.

## గట్టు కృష్ణమూర్తి అందరికీ ఆదర్శప్రాయుడు

**- ప్రకృతి ప్రేమికుడు కి ఘనంగా సన్మానం**

**- గట్టు కృష్ణమూర్తిని సన్మానించిన సునీల్ రెడ్డి**




**మంథని( ప్రశ్న న్యూస్ )** మంథని పట్టణంలో పచ్చదనానికి ప్రత్యక్షంగా తోడుపడుతున్న రిటైర్డ్ ఉద్యోగి గట్టు కృష్ణమూర్తిని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సునీల్ రెడ్డి మాట్లాడుతూ నిస్వార్థంతో గట్టు కృష్ణమూర్తి సేవలు అందరికీ ఆదర్శప్రాయమన్నారు. ప్రకృతి ప్రేమికునిగా కృష్ణమూర్తి చేస్తున్న సేవల పట్ల ఆకర్షితులై ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగిగా పదవి విరమణ పొందిన అనంతరం సమాజానికి ఏదో చేయాలనే దృడ సంకల్పంతో నిరంతరం శ్రమిస్తున్న వ్యక్తిగా కృష్ణమూర్తి అందరి ప్రశంసలు పొందుతున్నారు. గత నాలుగు సంవత్సరాలుగా మంథని పట్టణంలోనే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల్లో సుమారు వెయ్యికి పైగా మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు కూడా తనే చూసుకుంటుండడం విశేషం. ఇప్పటివరకు రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో అనేక అవార్డులు పొందిన కృష్ణమూర్తి అందరికీ ఆదర్శప్రాయడు గా నిలుస్తున్నారు. మొక్కలను అడగడమే కాకుండా ప్రతి ఒక్క వద్ద గల ట్రీగార్డ్ కు ఒక చక్కని స్లోగన్ రాస్తూ ప్రజలను ఆకర్షింప చేస్తున్నాడు. పశువులకు కూడా నీటి తొట్టెలు ఏర్పాటుచేసి జంతు ప్రేమికునిగా కూడా ప్రశంసలు అందుకున్నారు. మానవుడు జీవించినంత కాలం పరోపకారిగా సేవలు అందించడం ఎంతో తృప్తినిస్తుందని ఈ సందర్భంగా కృష్ణమూర్తి తెలిపారు.

## ఉప్పల్ నియోజకవర్గంలో విజయోత్సవ సభ పాల్గొన్న ఎమ్మెల్యే కేటీఆర్





**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** బీఆర్ఎస్ పార్టీ ప్రతి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు అన్నారు.ఆదివారం మల్లాపూర్ వి ఎన్ ఆర్ గార్డెన్ హాల్ 1 లో ఏర్పాటు చేసిన ఉప్పల్ నియోజకవర్గ విజయోత్సవ సభలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల ను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అని బండారి లక్ష్మారెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించిన ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు కేటీఆర్ కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అండగా వుంటుంది అని కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటానని చదువుకునే విద్యార్థులకు అండగా ఉంటానని, వైద్యం అందక చాలా మంది బాధపడుతున్నారని అలాంటి వారికి అండగా నిలబడతానని, విద్య ,వైద్యం, విషయంలో బండారి లక్ష్మారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎప్పటికీ అండగా నిలుస్తాడని, భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలకు మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని నియోజకవర్గంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా అన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, మాజీ ఎంబిసి ఛైర్మెన్ తాడూరి శ్రీనివాస్, మాజీ కార్పొరేషన్ ఛైర్మెన్ రావుల శ్రీధర్ రెడ్డి , బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోమశేఖర్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ,భద్రారెడ్డి, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ఉద్యమకారులు ,మహిళలు యువత, పెద్ద ఎత్తున విజయోత్సవ సభలో పాల్గొన్నారు.

## తెలంగాణ ఫుడ్స్ కాలనీ నూతన కమాన్ను ప్రారంభించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్



**ప్రభుత్వ పీఠం,మేడిపల్లి,ఫిబ్రవరి 4:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి చెంగిచెర్ల లో తెలంగాణ ఫుడ్స్ కాలనీ నూతన కమాన్ ను కాలనీ వాసులతో కలిసి ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్.. అదేవిధంగా కొండపోచమ్మ దేవాలయం వద్ద గౌడ్ సంగం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం గౌడ్ సంఘం పెద్దలతో కలిసి క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్, గౌడ సంఘం నాయకులు నేతలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్..

**ప్రభుత్వ పీఠం, మేడిపల్లి,ఫిబ్రవరి 4 :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల ఈడెన్ మార్ట్ వద్దా రాసాల కుమార్ యాదవ్ వారి తండ్రి రాసాల మల్లేష్ యాదవ్ జ్ఞాపకార్థం మా నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్త దాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ,కోర్పోరెటర్ బి%శీ%గి జంగయ్య యాదవ్ విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తం అందక ఎంతో మంది చనిపోతున్నారని వారికి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలన్నారు.

ఈ కార్యక్రమంలో కోర్పోరెటర్లు బింగి జంగయ్య యాదవ్, రాసాల వెంకటేశ్ యాదవ్, కొత్త చందర్ గౌడ్ ,నాయకులు కొత్త కిషోర్ గౌడ్ ,కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.

## పద్మ అవార్డు గ్రహీతలకు నెలకు రూ.25వేల పెన్షన్.. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం




తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పద్మ అవార్డు గ్రహీతలకు రూ.25 లక్షల నగదు బహుమతిని ప్రకటించింది. దీంతో పాటు ప్రతి నెల రూ.25వేలు పింఛన్ అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. పద్మ పురస్కారాలకు ఎంపికైన తెలుగువారిని తెలంగాణ ప్రభుత్వం ఆదివారం సత్కరించింది. హైదరాబాద్ శిల్పకళావేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మ అవార్డులకు ఎంపికైన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, మెగాస్టార్ చిరంజీవిని సీఎం రేవంత్ రెడ్డి సన్మానించారు. వీరితో పాటు పద్మశ్రీ అవార్డులకు ఎంపికైన తెలంగాణవాసులు గడ్డం సమ్మయ్య, దాసరి కొండప్ప, ఆనందాచారి, ఉమా మహేశ్వరి, కేతావత్ సోమ్‌లాల్, కూరెళ్ల విఠాలాచార్యను కూడా సీఎంతో పాటు మంత్రులు సత్కరించారు. ఈ క్రమంలో పద్మ అవార్డులకు ఎంపికైన ఈ ఐదుగురికి పెన్షన్ ఇవ్వనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రతిష్ఠాత్మక అవార్డులు గెలుచుకున్న తర్వాత కూడా చాలామంది పద్మ అవార్డు గ్రహీతలు, కళాకారులు ఎదుర్కొన్న ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని నగదు బహుమతి, పెన్షన్‌పై నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇక వెంకయ్య నాయుడు, చిరంజీవి ఏపీ నుంచి పద్మవిభూషణ్‌కు ఎంపికయ్యారు.

## విపక్ష కూటమిలో ఆరని చిచ్చు : రాహుల్ యాత్రకు ఆహ్వానం అందలేదన్న అఖిలేష్ యాదవ్




లోక్‌సభ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు సహా ఇతర అంశాల్లో విభేదాలతో విపక్ష ఇండియా కూటమిలో చిచ్చు రేగిన నేపధ్యంలో ఎస్పీ చీఫ్ అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు సంబంధించి తనకు ఇప్పటివరకూ ఆహ్వానం అందలేదని పేర్కొన్నారు. ఆహ్వానం కోసం తామెందుకు వేచిచూడాలని ఆయన ప్రశ్నించారు. రాహుల్ యాత్ర ప్రస్తుతం జార?ండ్‌లో సాగుతుండగా యూపీ సహా పలు రాష్ట్రాల మీదుగా వెళుతూ ముంబైలో ముగియనుంది. రాహుల్ జోడో న్యాయ్ యాత్ర యూపీలో ప్రవేశిస్తే మీరు హాజరవుతారా అని ప్రశ్నించగా అఖిలేష్ బదులిస్తూ ఎన్నో భారీ కార్యక్రమాలు జరుగుతున్నా తమకు ఆహ్వానాలు అందడం లేదని అన్నారు. ఆహ్వానం కోసం తాము ఎందుకు అడగాలని ఆయన ప్రశ్నించారు.కాగా భారత్ జోడో న్యాయ్ యాత్ర ఆదివారం ధన్‌బాద్ గుండా జార?ండ్‌లోకి ప్రవేశించింది. ఈ యాత్ర ఫిబ్రవరి 14న యూపీలో ఎంటరవనుంది. 67 రోజుల అనంతరం రాహుల్ యాత్ర మార్చి 20న ముంబైలో ముగుస్తుంది.

## జగన్ దెబ్బకు చంద్రబాబు పారిపోవడం ఖాయం : ఎంపీ కేశినేని నాని



అమరావతి : ఏపీలో జరుగనున్న ఎన్నికల అనంతరం టీడీపీ అధినేత చంద్రబాబు తెలంగాణకు పారిపోవడం ఖాయమని విజయవాడ ఎంపీ కేశినేని నాని అన్నారు. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలతో జనం గుండెల్లో ఏపీ సీఎం జగన్ ఉన్నారని , టీడీపీకి ఇవే చివరి ఎన్నికలని పేర్కొన్నారు. విజయవాడలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విజయవాడలో అమరావతి కడతానన్న చంద్రబాబు ఏపీలో సొంతిల్లు కూడా కట్టుకోలేదని దుయ్యబట్టారు. ఏప్రిల్‌లో ఎన్నికలు, మేలో ఫలితాలు రాగానే చంద్రబాబు, లోకేశ్ తెలంగాణకు వెళ్లిపోతారని జోస్యం చెప్పారు. ఎన్టీఆర్ హయంలో ప్రతి సభలకు లక్షలాధి మంది జనం వచ్చేవారని,అదే పరిస్థితి నేడు ఏపీలో జగన్‌కు కనిపిస్తుందని అన్నారు. ఇటీవల గుడివాడలో చంద్రబాబు సభలకు కనీసం మూడు వేల మంది జనం కూడా రాలేదని విమర్శించారు.కుట్రలు, కుతంత్రాలు, మోసాలతో నమ్మించే చంద్రబాబును ప్రజలు నమ్మే పరిస్థితులో లేరని వెల్లడించారు. ఓటుకు నోటుకేసులో కేసీఆర్ కేసుపెడతాడన్న భయంతో అర్ధరాత్రి తెలంగాణ నుంచి ఏపీకి చంద్రబాబు పారిపోయి వచ్చాడని ఆరోపించారు.

## కుక్క పిల్లను ఎత్తైన భవనం నుంచి పడేసిన బాలుడు.. తర్వాత ఏం జరిగిందంటే?

లక్నో: ఒక బాలుడు కుక్క పిల్లను ఎత్తైన భవనం నుంచి కింద ఉన్న రోడ్డుపై పడేశాడు. ఆ సమయంలో అక్కడున్న కొందరు దీనిని చూసినప్పటికీ ఎవరూ అడ్డుకునే ప్రయత్నం చేయలేదు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో నిరసనలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో ఆ బాలుడిపై కేసు నమోదైంది. ఉత్తరప్రదేశ్‌లోని గ్రేటర్ నోయిడాలో ఈ సంఘటన జరిగింది. అవెన్యూ గౌర్ సిటీ -2, టవర్ ఆర్-14లో నివసించే తొమ్మిదేళ్ల బాలుడు ఇటీవల జంతు హింసకు పాల్పడ్డాడు. చెట్ల పొదల వద్ద ఉన్న చిన్న కుక్క పిల్లను చేతుల్లోకి తీసుకున్నాడు. ఎత్తైన బిల్డింగ్ పైనుంచి కింద వాహనాలు వెళ్తున్న రోడ్డు వైపు విసిరేశాడు. చాలా ఎత్తు నుంచి రోడ్డుపై పడిన ఆ కుక్క పిల్ల చనిపోయింది.కాగా, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో జంతు హింస పట్ల నిరసనలు వెల్లువెత్తాయి. పీపుల్ ఫర్ యానిమల్స్ (పీఎఫ్ఏ) వాలంటీర్ ఈ సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫన్ కోసం చిన్న పిల్లలతో ఇలాంటి వీడియో రీల్స్ తీయిస్తున్నారని ఆరోపించాడు. ఇది చూసి మిగతా పిల్లలు కూడా ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశాడు. ఇటీవల ఈ ప్రాంతంలో కొన్ని కుక్క పిల్లలు మరణించాయని ఫిర్యాదులో పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో కుక్క పిల్లను రోడ్డు మీదకు విసిరి చంపిన తొమ్మిదేళ్ల బాలుడిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## మద్యం మత్తులో స్కూల్‌కు వచ్చిన టీచర్.. విద్యార్థులు వీడియో తీయడంతో సస్పెండ్



భోపాల్: ప్రభుత్వ ఉపాధ్యాయుడు మద్యం సేవించిన మత్తులో స్కూల్‌కు వచ్చాడు. స్కూల్ మెట్ల వద్ద కూర్చొని మత్తులో జోగాడు. గమనించిన విద్యార్థులు వీడియో రికార్డ్ చేశారు. ఇది వైరల్ కావడంతో ఆ టీచర్‌ను సస్పెండ్ చేశారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఉపాధ్యాయుడు రాజేంద్ర నేతమ్ మద్యం సేవించాడు. ఆ మత్తులో స్కూల్‌కు వచ్చాడు. స్కూల్ ఆవరణలోని మెట్ల వద్ద కూర్చొని మత్తులో జోగాడు. కనీసం నిలబడలేదని స్థితిలో ఆ టీచర్ ఉన్నాడు. కాగా, మద్యం మత్తులో ఉన్న ఉపాధ్యాయుడు రాజేంద్రను కొందరు విద్యార్థులు వీడియో తీశారు. ఇది సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో ఉన్నతాధికారులు స్పందించారు. ఆ టీచర్ గతంలో కూడా పలుమార్లు తాగి స్కూల్‌కు వచ్చినట్లు దర్యాప్తులో తెలుసుకున్నారు. ఆ టీచర్ తీరు వల్ల కొందరు విద్యార్థులు బడి మానేసినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఉపాధ్యాయుడు రాజేంద్రను సస్పెండ్ చేశారు.

## మేఘాలయ, లఢక్‌ను వణించిన భూకంపాలు..!




మేఘాలయ, లఢక్‌లో ఆదివారం మధ్యాహ్నం భూకంపం సంభవించింది. మేఘాలలో రిక్టర్ స్కేల్‌పై 3.5 తీవ్రతతో ప్రకంపనలు వచ్చాయని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. మేఘాలయలోని ఈస్ట్ గారో హిల్స్ నగరంలో భూకంప కేంద్రం గుర్తించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. ఆదివారం మధ్యాహ్నం 2.37 గంటలకు భూప్రకంపనలు వచ్చినట్లు తెలిపారు. ఒక్కసారిగా ప్రకంపనలు రావడంతో జనం ఆందోళనకు గురై ఇండ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. స్వల్ప ప్రకంపనలతో ఎలాంటి జరుగం జరుగలేదని అధికారులు తెలిపారు. అలాగే, కేంద్ర పాలిత పాంత్రమైన లఢక్‌లోని కార్గిల్‌లో సైతం భూకంపం సంభవించింది. మధ్యాహ్నం 2.42 గంటల సమయంలో రిక్టర్ స్కేల్‌పై 3.8 తీవ్రతతో భూకంపం సంభవించిందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ పేర్కొంది. కార్గిల్‌లో భూమికి పది కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం గుర్తించినట్లు తెలిపింది.

## చిత్తూరు జిల్లాలో ఏనుగు బీభత్సం.. కారు, పంట పొలాల ధ్వంసం



అమరావతి : సమీప అటవీ ప్రాంతం నుంచి తప్పివచ్చిన ఓ ఒంటరి ఏనుగు గ్రామంపై పడి నానా బీభత్సం సృష్టించింది. ఏపీలోని చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం కోనేరు కుప్పం ఎస్.గొల్లపల్లి గ్రామాల్లో సంచరిస్తు భయాందోళనకు గురిచేసింది. రాళ్ల బూదుగూరు వద్ద కారును అడ్డుకుని ధ్వంసం చేసింది. అక్కడి నుంచి పంటపొలాలపై పడి పంటను నాశనం చేసింది. ఏనుగు బీభత్సం పై గ్రామస్థులు అటవీ, పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆ ప్రాంతాలకు చేరుకున్న అధికారులు ఏనుగును అటవీ ప్రాంతంలోకి పంపేందుకు చర్యలు ప్రారంభించారు.

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ



తిరుమల : కలియుగ ప్రత్యక్షదైవంగా కొలువబడుతున్న వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు తిరుమల కు చేరుకుంటున్నారు. దీంతో ఆదివారం సెలువు దినం కావడంతో 20 కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 16 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 69,232 మంది భక్తులు దర్శించుకోగా 26,536 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు చెల్లించుకున్న మొక్కుల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.22 కోట్లు వచ్చిందని తెలిపారు.

## విమానంలో ఒక వ్యక్తి అనుచితంగా ప్రవర్తన.. మహిళ ఆరోపణ




న్యూఢిల్లీ: ఒక వ్యక్తి విమానంలో తన పట్ల అనుచితంగా ప్రవర్శించినట్లు మహిళా ప్రయాణికురాలు ఆరోపించింది. దీంతో విమాన సిబ్బంది స్పందించారు. ఆ వ్యక్తి సీటును మార్పు చేశారు. స్పైస్‌జెట్ విమానంలో ఈ సంఘటన జరిగింది. జనవరి 31న స్పైస్‌జెట్‌కు చెందిన ఎస్‌జీ 592 విమానం కోల్‌కతా నుంచి బాగ్‌డోగ్రాకు ప్రయాణించింది. అయితే పక్కన కూర్చొన్న సహ ప్రయాణికుడు తనపట్ల అనుచితంగా ప్రవర్తించినట్లు మహిళా ప్రయాణికురాలు ఆరోపించింది. ఆ విమాన సిబ్బంది వెంటనే స్పందించారు. ఆ వ్యక్తి సీటు మార్పు చేసి సమస్యను పరిష్కరించారు. కాగా, ఆ విమానం బాగ్‌డోగ్రా ఎయిర్‌పోర్ట్‌కు చేరగా ఆ మహిళ, ఆ వ్యక్తిని సీఐఎస్‌ఎఫ్ అధికారుల వద్దకు తీసుకెళ్లారు. దీంతో తన పట్ల అనుచితంగా ప్రవర్తించిన ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేసింది. అయితే తాను ఏ తప్పు చేయలేదని ఆ ప్రయాణికుడు చెప్పాడు. తన వల్ల ఆమెకు అసౌకర్యం కలిగి ఉంటే క్షమించాలని కోరాడు. దీంతో ఎలాంటి ఫిర్యాదు చేయకుండా ఎయిర్‌పోర్ట్ నుంచి ఆ మహిళా వెళ్లిపోయింది. స్పైస్‌జెట్ ప్రతినిధి ఈ విషయాన్ని ఆదివారం వెల్లడించారు.

## భార్యపై అనుమానం.. ఉలితో కోసి చంపిన భర్త..!



అనుమానం పెనుభూతమై ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. భార్య ఇతరులతో వివాహేతర సంబంధం పెట్టుకుందని అనుమానించిన ఓ భర్త ఆమెను కలపను చెక్కే ఉలితో కోసి చంపాడు. దేశ రాజధాని ఢిల్లీలోని బురారి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. శనివారం తెల్లవారుజామున సత్య విహార్ ఏరియాలో ఓ 40 ఏళ్ల మహిళ రక్తపు మడుగులో పడి ఉందని సమాచారం అందుకున్న బురారీ పోలీసులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ఆమెను హుటాహుటిన బురారీ ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆమె మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా.. ఆమె భర్తే హత్య చేసినట్టుగా తేలింది. తన భార్య ఈ మధ్య తనను దూరం పెడుతోందని, ఇతరులతో వివాహేతర సంబంధం కారణంగానే ఆమె అలా చేస్తోందనే అనుమానంతో హత్య చేశానని నిందితుడు పోలీసులకు చెప్పాడు. పోలీసులు నిందితుడిని అదపులోకి తీసుకుని కోర్టులో హాజరుపర్చారు.

## ఇంధనం లేక ఆగిన పోలీస్ వాహనం.. నిందితులతో నెట్టించిన వైనం



పాట్నా: పోలీస్ వాహనంలో ఇంధనం లేక మార్గమధ్యలో ఆగిపోయింది. దీంతో కోర్టుకు తరలిస్తున్న నిందితులతో ఆ పోలీస్ వాహనాన్ని కొంత దూరం తోయించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. బీహార్‌లోని భాగల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్రంలో మద్యపాన నిషేధం అమలులో ఉంది. అయితే నలుగురు వ్యక్తులు మద్యం సేవిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో ఆ నిందితులను పోలీస్ వాహనంలో కోర్టుకు తీసుకెళ్తున్నారు. కాగా, పోలీస్ వాహనంలో ఇంధనం నిండుకోవడంతో కచాహరి చౌక్ సమీపంలో రోడ్డుపై ఆగిపోయింది. దీంతో అందులో కోర్టుకు తరలిస్తున్న నలుగురు నిందితుల చేతులను తాళ్లతో కట్టారు. వారితో ఆ పోలీస్ వాహనాన్ని సుమారు అర కిలోమీటరు దూరం వరకు పోలీసు అధికారులు తోయించారు. గమనించిన స్థానికుల్లో కొందరు దీనిని తమ మొబైల్ ఫోన్లలో రికార్డ్ చేశారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. దీంతో పోలీసుల తీరుపై విమర్శలు వెల్లువెత్తాయి.

## చౌదరిగూడలో దారుణం.. అత్తపై కత్తితో దాడి చేసిన కోడలు



రంగారెడ్డి : అత్తపై కోపంతో కోడలు కత్తితో దాడి చేసి గాయపర్చింది. ఈ విషాదకర సంఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం చౌదరిగూడ లో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం కుటుంబ కలహాలతో అత్త అనురాధపై కోడలు అంబిక కత్తితో దాడి చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన అనురాధను హాస్పిటల్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పోర్టబుల్ గ్రిల్.. చికెన్, మటన్ అన్నింటికీ.. ధర 6,131






ఒక ప్రత్యేకమైన సందర్భాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపేవి నోరూరించే పసందైన రుచులే. స్నేహితులతో లేదా కుటుంబ సభ్యులతో లాంగ్ డ్రైవ్‌కి వెళ్లినప్పుడు.. అలాంటి రుచులను అందిస్తూ ఆ సందర్భాన్ని అమృత జ్ఞాపకంగా మిగిల్చేదే.. ఈ లగేజ్ స్టయిల్ పోర్టబుల్ గ్రిల్. దీన్ని మన లగేజ్‌తో పాటు వెంట తీసుకెళ్తే చాలు, రుచుల పంట పండినట్లే. ఇందులో ఎలాంటి వంటైనా నిమిషాల్లో రెడీ అవుతుంది. చికెన్, మటన్ వంటి వాటినీ రకరకాలుగా గ్రిల్ చేసుకోవచ్చు. నచ్చిన విధంగా టోస్ట్ చేసుకోవచ్చు. చిత్రంలో కనిపిస్తున్న ఈ మెషిన్‌ని ఓపెన్ చేసుకోవడం, క్లీన్ చేసుకోవడం చాలా సులభం. ఇది చూడటానికి సూట్‌కేస్‌లా ఉంటుంది. మేకర్ ముందు భాగంలో రెండు రెగ్యులేటర్స్ ఉంటాయి. ఇది గ్యాస్ సాయంతో పనిచేస్తుంది. చిన్న గ్యాస్ సిలెండర్‌ని కూడా సెట్ చేసుకోవచ్చు. గ్రిల్ ప్లేట్స్ మార్చుకోవచ్చు. ఈ మేకర్ లోపల రెండు స్టెయిన్ లెస్ స్టీల్‌తో రూపొందిన గ్యాస్ స్టవ్‌లు అమర్చి ఉంటాయి. దీని మూత ఒకవైపు మేకర్‌కి అటాచ్ అయ్యుంటుంది. దాంతో సూట్‌కేస్‌ను తెరిచినట్లుగా ఓపెన్ చేసుకోవచ్చు. తేలికగా అటూ ఇటూ కదపడానికి ఒకవైపు రెండు చక్రాలు ఉంటాయి. మరోవైపు డివైజ్ మొత్తాన్ని పట్టుకునే హ్యాండిల్ ఉంటుంది. అదే మెషిన్ నిలబడటానికి స్టాండ్‌గా కూడా ఉపయోగపడుతుంది. ఇరువైపులా కూరగాయలు కట్ చేసుకోవడానికి, ఉప్పు, కారం డబ్బాలు పెట్టుకోవడానికి స్పెషల్ ప్లేట్స్ అమర్చి ఉంటాయి.

# నోరూరించే కొండ మామిడి.. దీని ప్రత్యేకత ఏమిటంటే?



రాజవొమ్మంగి(అల్లూరి సీతారామరాజు జిల్లా): తూర్పు కనుమ అడవుల్లో ఈ కాలంలో ప్రకృతి సిద్ధంగా విరివిగా కనిపించే కొండమామిడి కాయలు అంటే ఇష్టపడని వారుండరు. ఇవి పక్వానికి వచ్చి పండుగా మారేందుకు మరో 20 రోజులు పడుతుంది. రైతులు సాగు చేసే సాధారణ రకాలకు సంబంధించి దిగుబడి గణనీయంగా పడిపోయింది. కలెక్టర్, బంగినపల్లి, రసాల రకాలకు చెంది కాపు ఏటా కన్నా ఈ ఏడాది బాగా తగ్గింది. అక్కడక్కడ కలెక్టర్ రకం కాయలు మాత్రమే కనిపిస్తున్నాయి. అయితే అటవీప్రాంతంలో మాత్రం అడవి మామిడి చెట్లు మాత్రం విరగ్గాశాయి. పక్వానికి రాగానే వాటికవే చెట్ల పైనుంచి నేలరాలతాయి. మంచి సువాసనతో నోరూరించే ఈ పండ్లను తినేందుకు పిల్లలు పెద్దలు ఎంతో ఆసక్తి చూపుతారు. పండ్లు కాయలు ఆకుపచ్చ రంగులోనే ఉండటం వీటి ప్రత్యేకత. ప్రకృతి సిద్ధంగా లభించే ఈ మామిడి పండ్లకు స్థానికంగా మంచి గిరాకీ. ఏమాత్రం పచ్చిగా ఉన్నా నోట్లో పెట్టలేనంత పుల్లగా వుంటాయి. పీచు ఎక్కువ. గుజ్జు పసుపు రంగులో ఉంటుంది. వేసవిలో పిల్లలు ఈ చెట్ల కిందనే ఎక్కువ సమయం గడుపుతారు. మండలంలోని కిమ్మిలిగెడ్డ, అమ్మిరేఖల, కొత్తవీధి, లోదొడ్డి తదితర లోతట్టు ప్రాంతాల్లో కొండమామిడి చెట్లకు కొదవలేదు. కిమ్మిలిగెడ్డ సమీపాన రక్షిత అడవుల్లో ఇవి గుబురు గుబురుగా, ఎత్తుగా పెరిగి కనిపిస్తాయి. కొండమామిడి కాయలు ఆవకాయకు బాగుంటాయని చెబుతుంటారు. ఈ కాయలకు టెంక పెద్దది, గుజ్జు పీచు కట్టి ఉన్నందున ముక్కలు బాగా వస్తాయని, పులుపు ఎక్కువ కనుక ఆవకాయ పచ్చడికి శ్రేష్టమని గృహిణులు చెబుతారు. సాధారణ మామిడి రకాలు అందుబాటులో లేని కారణంగా ఈ ఏడాది ఇక కొండమామిడి కాయలపైనే ఆధారపడాల్సి ఉంటుందని వారు పేర్కొన్నారు.

# కీళ్ల నొప్పులా.. ఈ పండ్లు తిన్నారంటే



నేటి కాలంలో 30 ఏళ్లు దాటితే చాలు కీళ్ల నొప్పులు ప్రారంభమవుతున్నాయి. ఈ పరిస్థితిలో వాటిని ఎదుర్కోవటానికి చాలామంది చాలా చిట్కాలు పాటిస్తున్నారు. కానీ ఎటువంటి ఫలితాలు ఉండటం లేదు. కానీ ఆహారంలో ఈ మూడు పండ్లను చేర్చుకుంటే మంచి ఉపశమనం ఉంటుంది. ఆ పండ్లేమిటంటే...కీళ్లనొప్పులను తగ్గించే పండ్లునారింజ: రోజూ నారింజను తినడం వల్ల శరీరంలో నీటి కొరత తీరుతుంది. ఇందులో విటమిన్-సి పుష్కలంగా ఉంటుంది. ఇది కీళ్లనొప్పులని తగ్గించడంలో సహాయపడుతుంది. ద్రాక్ష: వీలయినంత వరకు ద్రాక్షపండ్లను తీసుకోవడం ద్వారా అనేక రకాల వ్యాధుల నుంచి రక్షణ కలుగుతుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పుల నుంచి కూడా ఉపశమనం పొందవచ్చు. చిన్నప్పటినుంచి పిల్లలకి ద్రాక్ష పండ్లను తినిపించడం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పుచ్చకాయ: వేసవి కాలంలో పుచ్చకాయ తినడం అన్ని విధాల శ్రేయస్కరం. దీనివల్ల శరీరంలో నీటి కొరత ఉండదు. తక్షణ శక్తి లభిస్తుంది. దీనిని తప్పకుండా ఆహారంలో చేర్చుకోవాలి. ఎండాకాలం బయటికి వెళ్లే ముందు లేదా బయటి నుంచి వచ్చిన తర్వాత పుచ్చకాయ తీసు కుంటే మంచి ఉపశమనం ఉంటుంది. ఇందులో ఉండే పోషకాలు కీళ్ల నొప్పులని తగ్గిస్తాయి.

# రితుబెరి ఇక్కత్, ఖాదీలతో చేసిన రంగుల హంగామా చూడాల్సిందే!




వేసవిలో ఎక్కువగా వినిపించే పదం కాటన్. వేడిని తట్టుకొని, మేనికి హాయినిచ్చే సుగుణం ఉన్న ఫ్యాబ్రిక్. సింపుల్‌గా ఉండే కాటన్‌ని పార్టీవేర్‌గా మార్చుకోలేం. అనుకునేవారికి రితుబెరి కాటన్ కలెక్షన్ సరైన సమాధానం. లగ్జరీ ఫ్యాషన్ డిజైనర్‌గా పేరొందిన రితుబెరి ఇక్కత్, ఖాదీలతో చేసిన రంగుల హంగామా చూడాల్సిందే! సంప్రదాయ డిజైన్స్‌లోనే ఆధునికతను చూపడం ఈ డిజైనర్ ప్రత్యేకత. పలాజో, స్కర్ట్స్, ఓవర్‌కోట్స్, లాంగ్‌గౌన్స్‌కి రెండు మూడు రంగుల హంగులు అమర్చి చేసే మ్యాజిక్ చూపరులను మంత్రముగ్ధులను చేస్తాయి. చేనేతలతో ఎన్ని హంగుల అమరికతో వినూత్నమైన డిజైన్స్ తీసుకురావచ్చో రితుబెరి కలెక్షన్ చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. క్రింకిల్డ్ ఖాదీ స్కర్ట్స్, ట్రౌజర్స్, ఎంబ్రాయిడీ చేసిన జాకెట్స్, లాంగ్ గౌన్స్.. కాంబినేషన్స్ చూపులను ఇట్టే కట్టిపడేస్తాయి. ఇకత్ రూపాలు ఇన్నన్ని కావు అని కళ్లకు కడతాయి. ఎక్కడ ఉన్నా ప్రత్యేకతను చాటుతాయి. విదేశాలలోనూ మన దేశీయ డిజైన్స్ ప్రత్యేకతను చాటే ఈ డిజైనర్ ఢిల్లీ వాసి. భారతదేశంలోని ఫ్యాషన్ పరిశ్రమలో సృజనాత్మకత, వినూత్న ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి లాభాపేక్షలేని 'ది లగ్జరీ లీగ్'ని ప్రారంభించింది.

# కూల్‌గా ఉంటే హాట్‌గా, హాట్‌గా ఉంటే కూల్‌గా!



మీరు కూల్‌గా ఉంటే.. హాట్‌గా హాట్‌గా ఉంటే కూల్‌గా క్షణాల్లో మార్చేస్తుంది. అంతేనా వాన కురిసినా.. ఫ్రెండ్స్‌తో గాసిప్ టైం



అయినా..తలనొప్పి వచ్చినా... పరీక్షలకు ప్రిపేర్ కావాలన్నా.. అంతెందుకు పొద్దున లేవగానే మన బుర్రలో వచ్చే ఏకైక థాట్ టీ. ఫ్రెష్‌గా వేడి వేడి టీ పడందే రోజు మొదలుకాదు చాలా మందికి. టీ అంటే కేవలం ఒక రిఫ్రెష్ డ్రింకే మాత్రమేనా. కానే కాదు..అదొక సెంటిమెంట్..ఎమోషన్. ప్రతి సంవత్సరం మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అసలు మే నెలలోనే ఈ డేను ఎందుకు జరుపుకుంటారు? దీని వెనకాల హిస్టరీ ఏంటి? మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవంగా ప్రపంచవ్యాప్తంగా నిర్వహించాలని టీ బోర్డ్ ఆఫ్ ఇండియా సూచన మేరకు భారత ప్రభుత్వం యూఎన్ ఫుడ్ అండ్



అగ్రికల్చర్ ఆర్గనైజేషన్‌కి ప్రతిపాదించింది. అలా తొలి ఇంటర్నేషనల్ టీ దినోత్సవాన్ని 2005లో ఢిల్లీలో నిర్వహించారు. ఎందుకంటే చాలా దేశాలలో ఈ నెలలోనే టీ ఉత్పత్తి సీజన్ ప్రారంభమవుతుంది. తేయాకు కార్మికుల సురక్షిత పని పరిస్థితులు, సరైన వ్యాపార నిర్వహణతోపాటు తేయాకు ఉత్పత్తిని మెరుగుపరిచే పరిస్థితులపై అవగాహన కల్పించడమే దీని ప్రధాన ఉద్దేశం. ఈ నేపథ్యంలోనే ప్రపంచవ్యాప్తంగా ప్రజలు ప్రతి ఏడాది మే 21న అంతర్జాతీయ టీ దినోత్సవాన్ని పాటించడం ఆనవాయితీగా వస్తోంది. అంతర్జాతీయ టీ దినోత్సవం అనేది సాంస్కృతిక వారసత్వం, ఆరోగ్య ప్రయోజనాలు, టీ ఆర్థిక ప్రాధాన్యతను సెలబ్రేట్ చేసుకోవడం, తేయాకుఉత్పత్తిని రక్షించి, దాని ప్రయోజనాలను ముందు తరాలకు అందించేలా 'ఫీల్డ్ నుండి కప్పు వరకు' అనే నినాదంతో ఈ డేను నిర్వహిస్తారు. ఇండియాతోపాటు ప్రపంచవ్యాప్తంగా అత్యధికంగా వినియోగించే వాటిల్లో టీ కూడా ఒకటి. 2007లో టీ బోర్డ్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఒక



అధ్యయనం ప్రకారం, భారత దేశంలో ఉత్పత్తి చేయబడిన మొత్తం టీలో 80 శాతం ఇండయన్సే వినియోగిస్తున్నారు. ఇక్కడ 5వేల సంవత్సరాలకు పైగా టీ మూలాలు విస్తరించి ఉన్నాయట. టీ అంటే ఒక భావోద్వేగం. సంతోషమైనా, ఉత్సాహమైనా, అలసిపోయినా సందర్భం ఏదైనా బెస్ట్ ఫ్రెండ్ టీ. దానికి చిట పట చినుకుల్లో పకోడీ తోడైతే ఆహా ఆ రంగు రుచి వాసనలతో మరో ప్రపంచంలో విహరిస్తాం. లక్షల మందికి ఉపాధినందిస్తున్న ఈ తేనీటిని సందర్భాన్ని బట్టి ప్రాంతాన్ని బట్టి దీనిని అనేక విధాలుగా తయారు చేయవచ్చు. వీటిలో కొన్ని కాశ్మీరీ కహ్వా, అల్లం టీ, తులసి టీ, సులైమాని టీ, రోంగా టీ, మసాలా టీ, లెమన్‌గ్రాస్ టీ, గ్రీన్ టీ. బెల్లం, మిరియాల టీ, అబ్బో.. ఈ లిస్ట్ చాలా పెద్దది.
మన బాడీ డిటాక్స్ చేసుకోవడానికి కూడా రకరకాల టీలు ఉపయోగపడతాయి. యాంటీ ఆక్సిడెంట్లు , యాంటీ ఇన్‌ఫ్లమేటరీ పదార్థాల సంపూర్ణ మిశ్రం టీ. హల్దీ టీ రోగనిరోధక శక్తిని పెంచి, కాలేయాన్ని శుభ్రపరిస్తే.. తేనె నిమ్మకాయ అల్లం దట్టించిన టీ గొంతు నొప్పి , జలుబుకు చక్కటి చిట్కా. అలాగే హనీ లెమన్ జింజర్ టీ, ఆమ్లా అల్లం టీ ద్వారా




విటమిన్ సీ దొరుకుతుంది. దీంతో బరువు తగ్గించుకోవచ్చు. డిటాక్స్ డైట్‌లో అల్లం అజ్వైన్ లెమన్ టీ, జింజర్ అజ్వైన్ లెమన్ టీ చేర్చుకుంటే బరువు తగ్గే ప్రక్రియ వేగవంత మవుతుందని నిపుణులు కూడా నమ్ముతున్నారు. మరోవైపు సాహసికుడు,టీ ప్రేమికుడు, ఆండ్రూ హ్యూస్ చరిత్రలో అత్యధిక టీ పార్టీని నిర్వహించిన ఘనత సాధించారు. బ్లాక్ , గ్రీన్ టీ, పిప్పరమెంటు, చమోమిలే వంటి టీలను ఆయన అందించారట. నేపాల్‌లోని



మౌంట్ ఎవరెస్ట్ క్యాంప్ 2, మే 5, 2021న 6,496 మీటర్ల ఎత్తులో, ఆండ్రూ 15 మంది అధిరోహకుల బృందంతో ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించారు. మరి మీరు కూడా మంచి టీ పార్టీతో మీ స్నేహితులతో ఇంటర్నేషనల్ టీ డేని ఎంజాయ్ చేయండి.

# తోతాపురి మామిడికాయలు, అరకేజీ బెల్లం..

## సింపుల్‌గా ఇలా ఆవకాయ పెట్టేయండి!



– బెల్లం ఆవకాయను ఇష్టపడే వారు చాలా మందే ఉంటారు. మరి ఈ వంటకం ఎలా తయారు చేసుకోవాలో తెలుసుకుందామా!

**బెల్లం ఆవకాయ తయారీకి కావలసినవి:** తోతాపురి మామిడికాయలు ఐదు. బెల్లం అరకేజీ నువ్వులనూనె పావుకేజీ
ఆవాలు పావు కేజీ, కారం కప్పు, ఉప్పు కప్పు, మెంతులు రెండు టీస్పూన్లు, పసుపు రెండు టీస్పూన్లు ఇంగువ అరటీస్పూను తొక్కతీసిన వెల్లుల్లి రెబ్బలు కప్పు.

**బెల్లం ఆవకాయ తయారీ విధానం** ముందుగా మామిడి కాయలను శుభ్రంగా కడిగి పొడిగా తుడుచుకోవాలి. కాయల్లో జీడి తీసేసి ముక్కలు చేసుకోవాలి. టెంకపైన ఉన్న జీడిపొరను తీసేసి శుభ్రంగా తుడవాలి. ఆవాలు, మెంతులను గంటపాటు ఎండబెట్టి పొడిచేసుకోవాలి
ఇప్పుడు పెద్ద గిన్నెతీసుకుని ఆవపొడి, పసుపు, మెంతి పిండి, కారం, ఉప్పు వేసి కలపాలి. ఇప్పుడు బెల్లాన్ని సన్నగా తురిమి వేయాలి. దీనిలో ఇంగువ కూడా వేసి చక్కగా కలపాలి. ఇప్పుడు మామిడికాయ ముక్కలు, వెల్లుల్లి రెబ్బలు వేసి చేతితో కలపాలి. తర్వాత కొద్దిగా ఆయిల్ తీసి పక్కనపెట్టి, మిగతా ఆయిల్ వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని పొడి జాడీలో వేసి పైన మిగతా ఆయిల్ వేయాలి. మూడు రోజుల తరువాత పచ్చడిని ఒకసారి కలపాలి, జాడీలో నిల్వచేసుకోవాలి.

# ఎమ్మెల్యేల కొనుగోలు ఆరోపణల కేసు..

## ఢిల్లీ మంత్రి అతిషి ఇంటికి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు




ఆమ్ ఆద్మీ పార్టీ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నించిందన్న ఆరోపణల కేసులో ఢిల్లీ మంత్రి అతిషికి నోటీసులు అందించేందుకు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆమె నివాసానికి వెళ్లారు. తాము వెళ్లిన సమయంలో ఆమె ఇంట్లో లేరని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. ఆమెకు నోటీసులు అందజేయడానికి మరోసారి వస్తామని చెప్పారు.కాగా పోలీసులు తీసుకొచ్చిన నోటీసులను తన కార్యాలయ సిబ్బందికి అందించాలని అతిషి చెప్పినా.. అందుకు వారు నిరాకరించినట్లు తెలుస్తోంది. ఇదే కేసు దర్యాప్తులో భాగంగా సీఎం కేజ్రీవాల్‌కు కూడా ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు శనివారం నోటీసులు అందజేశారు. ఆరోపణలకు సంబంధించి మూడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆ నోటీసులలో ఆదేశించారు.కొనుగోలు చేసేందుకు భాజపా నేతలు సంప్రదింపులు జరిపిన ఆప్ ఎమ్మెల్యేల పేర్లను వెల్లడించాలని పేర్కొన్నారు. కాగా, ఆప్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని జనవరి 27న అతిషి, కేజ్రీవాల్ ఆరోపించారు. ఒక్కో సభ్యుడికి రూ.25 కోట్లు ఇవ్వజూపినట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు టికెట్ కూడా ఆఫర్ చేసినట్లు తెలిపారు. దాంతో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని బీజేపీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

# యూపీలో సామూహిక పెళ్లిళ్ల మోసం..

## స్వయంగా దండలు వేసుకున్న వధువులు



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో సామూహిక పెళ్లిళ్ల మోసం బయటపడింది. డబ్బులు తీసుకున్న కొందరు వ్యక్తులు వధూవరులుగా నటించారు. పెళ్లికుమారులు తగినంత మంది లేకపోవడంతో ఏకంగా పెళ్లికుమార్తెలే వారి మెడలో పూలదండలు వేసుకున్నారు. ఈ స్కామ్‌కు సంబంధించి ఇద్దరు ప్రభుత్వ అధికారులతో సహా 15 మందిని అరెస్ట్ చేశారు. జనవరి 25న బలియా జిల్లాలో ఒక సంఘం ఆధ్వర్యంలో సామూహిక వివాహాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో సుమారు 568 జంటలు పెళ్లి చేసుకున్నారు. కాగా, సామూహిక వివాహాల్లో పాల్గొన్న వధూవరులకు రూ.2,000 నుంచి రూ.500 వరకు డబ్బులు చెల్లించి అలా నటింపజేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కొందరు మహిళలకు పురుషులు లేకపోవడంతో వారే స్వయంగా వరమాల ధరించారు. ఈ కమ్యూనిటీ వివాహానికి బీజేపీ ఎమ్మెల్యే కేత్కీ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నకిలీ వధూవరులను ఆయన ఆశీర్వదించారు.

మరోవైపు కమ్యూనిటీ సామూహిక వివాహ పథకం కోసం ప్రతి జంటకు యూపీ ప్రభుత్వం రూ.51,000 ఇస్తుంది. ఇందులో రూ.35,000 వధువుకు, రూ.10,000 పెళ్లి వస్తువుల కొనుగోలుకు, రూ.6,000 వేడుక కోసం ఖర్చు చేయాల్సి ఉంటుంది. అయితే కేవలం ఈ పథకం డబ్బు కోసం ఉత్తుత్తి పెళ్లిళ్ల మోసానికి పాల్పడినట్లు దర్యాప్తులో తేలింది. కాగా, ఈ నకిలీ పెళ్లిళ్లకు సంబంధించిన వీడియో క్లిప్స్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దీంతో అధికారులు చర్యలు చేపట్టారు. ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులతో సహా 15 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే వివాహ లబ్ధిదారులు ఎవరికీ ఈ పథకం డబ్బును ఇంకా బదిలీ చేయలేదని అధికారులు వివరణ ఇచ్చారు.

# పీఠాధి, మఠాధిపతుల సూచనలతో ధర్మప్రచార

## కార్యక్రమాలు : తిరుమల పెద్దజీయర్ స్వామి



తిరుమల : దేశంలోని పీఠాధి , మఠాధిపతులు, స్వామీజీల సూచనలు, సలహాల ఆధారంగా టీటీడీ ధార్మిక ప్రచారం చేస్తుందని తిరుమల పెద్దజీయర్ స్వామి అన్నారు. తిరుమలలో నిర్వహిస్తున్న వేంకటేశ్వర ధార్మిక సదస్సు ఆదివారం రెండో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీవారి చెంత ధార్మిక సదస్సు నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ప్రస్తుత సదస్సు ద్వారా తిరిగి ధార్మిక కార్యక్రమాలను వేగవంతం చేస్తారని వెల్లడించారు.చిన్నజీయర్ స్వామి మాట్లాడుతూ పూర్వయుగాల్లో యజ్ఞయాగాది క్రతువులు చేస్తే మోక్షం లభించేదని, కలియుగంలో నామసంకీర్తన చేస్తే చాలు భగవంతుని కృప తప్పక కలుగుతుందని పేర్కొన్నారు. భగవన్నామస్మరణతో భక్తులు తమ కష్టాలను దూరం చేసుకుని, ముక్తి మార్గం వైపు పయనించవచ్చని సూచించారు. తాను అభ్యుదయ రాజకీయాల్లో ఉన్న సమయంలో కూడా భగవంతుడిని, సనాతన హిందూ ధర్మాన్ని వ్యతిరేకించలేదని టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి స్పష్టం చేశారు. ధార్మిక సదస్సులో స్వామీజీలు అందించే సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని సనాతన హైంధవ ధర్మం పరిఢవిల్లేలా కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. సదస్సులో ఈవో ఏవి.ధర్మారెడ్డి, టీటీడీ జెఈవోలు సదా భార్గవి, వీరబ్రహ్మం, సీవీఎస్వో నరసింహ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రీమెచ్యూర్ డెలివరీ.. ప్రమాద కారకాలు, నివారణ

గర్భధారణ.. ప్రతి మహిళ తన జీవితకాలంలో నెరవేర్చుకునే ఒక కలలాంటిది. గర్భం దాల్చగానే మహిళల శరీరంలో ఎన్నో మార్పులు సంభవిస్తుంటాయి. అందుకని మామూలు సమయాల్లో కంటే గర్భం వచ్చిన వేళల్లో చాలా అప్రమత్తంగా ఉండాలి. మంచి పోషకాహారాలను తినడంతోపాటు చిన్న వ్యాయామాలను అలవర్చుకోవాలి. ఎంత ఆరోగ్యంగా ఉన్న మహిళల్ని వేధిస్తున్న సమస్య ప్రీమెచ్యూర్ డెలివరీ. నెలలు నిండకుండానే శిశువులకు జననం ఇవ్వడం. ప్రిమెచ్యూర్ డెలివరీ రిస్క్‌లు చాలా ఉంటాయి. అందుకని వాటి గురించి, వాటిని ఎలా నివారించవచ్చో అవగాహన పెంచుకుంటే.. పండంటి బిడ్డకు జన్మనిచ్చి ఆరోగ్యంగా ఉండొచ్చు. గర్భం దాల్చిన 37 వ వారం పూర్తికాక ముందే శిశువుకు జన్మనిస్తే దాన్ని ప్రీమెచ్యూర్ డెలివరీగా పిలుస్తారు. ప్రతి పది మందిలో ఒకరు ప్రెగ్నెన్సీకి ముందే జన్మిస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. దీని కారణంగా మన దేశంలో ఏటా 10 లక్షల మంది శిశువులు చనిపోతున్నట్లు గణాంకాలు చెప్తున్నాయి. నెలలు నిండకుండానే జన్మనిచ్చే శిశువుల్లో తక్కువ బరువుతో పాటు వినికిడి, దంత, దృష్టి సమస్యలు, బలహీనత వంటి ఆరోగ్య సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. అందుకని గర్భిణి తన గురించి చాలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తుంటారు. ప్రీమెచ్యూర్ డెలివరీ కావడానికి ముఖ్యమైన కారణాల్లో ఇన్‌ఫెక్షన్ ఒకటి. అలాగే అధిక రక్తపోటు, ప్రీ-ఎక్లాంప్సియా, గర్భాశయ ద్వారం వదులుగా ఉండటం, గర్భాశయం ఆకృతుల్లో లోపాలు లేదా శిశువులో లోపాలు ఉండటం వంటివి కూడా కారణమవుతుంటాయి. గర్భిణీలు అధికంగా బరువు ఉండటం కూడా ఒక కారణంగా చెప్తుంటారు నిపుణులు. ఐవీఎఫ్ ఎంచుకోవడం : ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (ఐవీఎఫ్) ద్వారా గర్భం ధరించడం అనేది అకాల డెలివరీ ప్రధాన కారణాలలో ఒకటి.బ్యాక్-టు-బ్యాక్ ప్రెగ్నెన్సీ : కనీసం ఆరు నెలల పాటు సిఫార్సు చేయబడిన గ్యాప్ లేకుండా బ్యాక్-టు-బ్యాక్ ప్రెగ్నెన్సీలు కూడా అకాల డెలివరీకి దారితీయవచ్చు.ఎక్కువసార్లు గర్భం: కవలలు లేదా ముగ్గురు శిశువులతో గర్భం దాల్చడం వల్ల కూడా అకాల డెలివరీ ప్రమాదాన్ని పెంచుతుంది.గర్భాశయం, మావి సంబంధ సమస్యలు: గర్భాశయం, లేదా మావికి సంబంధించిన సమస్యలను సరైన సమయంలో నిర్వహించని పక్షంలో కూడా అకాల డెలివరీకి దారితీసే అవకాశం ఉంటుంది.గెస్టేషనల్ డయాబెటీస్, హైపర్‌టెన్షన్: గర్భధారణ సమయంలో జెస్టేషనల్ డయాబెటీస్, హైపర్‌టెన్షన్ కూడా శిశువు అకాల పుట్టుకకు కారణం కావచ్చు.గర్భిణీల్లో బరువు : గర్భిణీలు స్థూలకాయంతో లేదా తక్కువ బరువుతో ఉంటే అకాల డెలివరీ జరిగే అవకాశాలు ఉంటాయి.ధూమపానం: గర్భిణీలు ధూమపానం లేదా హుక్కా లేదా పైపు వంటి ఏ రూపంలోనైనా పొగాకును ఉపయోగించినట్లయితే ప్రీమెచ్యూర్ ప్రెగ్నెన్సీకి గురయ్యే ప్రమాదం ఉన్నది. వాయు కాలుష్యం, సీసం, రేడియేషన్, రసాయనాలకు గురికావడం కూడా అకాల డెలివరీకి దారితీస్తుంది.ఆల్కహాల్, డ్రగ్స్ : గర్భిణీల్లో ఆల్కహాల్ తాగడం, డ్రగ్స్ తీసుకునే అలవాటు ఉన్నవారిలో ప్రీమెచ్యూర్ డెలివరీ అయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి.ఒత్తిడి: తల్లి, బిడ్డ ఇద్దరికీ ఒత్తిడి హానికరం. వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితం కారణంగా వచ్చే ఒత్తిడి అకాల డెలివరీ వెనుక ప్రమాద కారకంగా ఉంటుంది.లైంగిక సంక్రమణ వ్యాధులు: గర్భాశయం, మూత్రనాళం లేదా యోనికి సంబంధించిన లైంగిక సంక్రమణ వ్యాధుల వల్ల కూడా అకాల ప్రసవానికి కారణం కావచ్చు.




**నివారణ ఇలా..!** తాజా పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, పప్పుధాన్యాలు, చిక్కుళ్ళు వంటి సమతుల్య ఆహారం తీసుకోవాలి. ప్రాసెస్ చేసిన, నూనెతో తయారు చేసిన ఆహారాలను తినకుండా దూరం పెట్టాలి. పొగాకు, డ్రగ్స్, మద్యపానాన్ని పూర్తిగా వదిలివేయాలి. నిపుణుల మార్గదర్శకత్వంలో ప్రతిరోజూ వ్యాయామం చేయాలి.గర్భిణీలు తగినంత బరువు కలిగి ఉండేలా చూసుకోవాలి. బాగా నిద్రపోవడంతోపాటు కఠినమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలి. యోగా, ధ్యానం వంటి విశ్రాంతి పద్ధతులను అలవర్చుకోవాలి. గర్భధారణ ప్రారంభంలో ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉంటే వైద్యుల సలహా తీసుకోవాలి. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు, ఫాలోఅప్‌లకు వెళ్లాలి.

# బాదాం ఎలా తింటే మంచిది

## పోషకాలు పుష్కలంగా లభించాలంటే



ఈ మధ్యకాలంలో తృణ ధాన్యాలు, నట్స్ , డ్రైఫ్రూట్స్ వినియోగం బాగా పెరిగింది. ఒకపుడు ఖరీదైనవి మనకెందుకులే అని వదిలేసిన సామాన్యులు కూడా వాటిపై అవగాహన పెంచుకుంటున్నారు. పోషకాహారం లేక వ్యాధుల బారినపడే కంటే ముందే జాగ్రత్త పడాలని భావిస్తున్నారు. అలాంటి వాటిలో ఒకటి బాదాం. మరి బాదం పప్పులను ఎలా తీసుకుంటే మంచిది? నానబెట్టి తినడం వల్లే అదనపు ప్రయోజనాలుంటాయా? ఆల్మండ్‌లోని పోషకవిలువలు, ఆరోగ్యకర ప్రయోజనాలు తెలియాలనుకుంటున్నారా అయితే ఈ వీడియో మీకోసం. అద్భుతమైన పోషక విలువలు, ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్లు, ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న పప్పు బాదం. బాదం ఒమేగా 3, విటమిన్ ఇ, ప్రొటీన్, పీచుతో



నిండి ఉంటుంది. బరువు తగ్గడం నించీ రక్తపోటు అదుపులో ఉంచుకోడం వరకూ, గుండె ఆరోగ్యాన్ని కాపాడడం నించీ కాన్సర్ ముప్పుని తగ్గించడం వరకూ బాదం చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే సూపర్ ఫుడ్ అని కూడా భావిస్తున్నారు. ఇందులో ఉన్న ప్రొటీన్ ఆకలిని నియంత్రిస్తుంది.దీంతో బరువు తగ్గడం కూడా తేలిక. మెగ్నీషియం వల్ల ఎముకలు బలపడతాయి, ఇంకా మధుమేహం కూడా అదుపులో ఉంటుంది.

అంతేకాదు, రక్తపోటు ఉన్నవారికి ఇది చాలా మేలు చేస్తుంది. నానబెట్టిన బాదాం తింటేనే ఎక్కువ ప్రయోజనాలా అంటే మాత్రం అవుననే చెప్పాలి ఏదైనా గింజని నానబెట్టి, మొలక వచ్చేలా చేసినపుడు వాటిల్లో కొవ్వు ప్రొటీన్‌గా మారుతుంది. అలాగే బాదం పప్పులు మీద ఉండే తొక్కలో టానిన్ అనే పదార్థం ఉంటుంది. ఇది పోషకాలను గ్రహించకుండా చేస్తుంది. నాన బెట్టి, పైన తోలు తీసి తినడం వల్ల మరిన్ని ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. రాత్రి నానబెట్టిన అయిదు లేదా ఆరు బాదం పప్పులను ఉదయాన్నే తింటే మంచిదని ఆహార నిపుణులు చెబుతున్నారు. నానబెట్టిన బాదంలో ఉండే విటమిన్ కాన్సర్ ముప్పును తగ్గిస్తుంది. నానబెట్టిన బాదంపప్పులో



మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. అలాగే నానబెట్టిన బాదంనించి లిపేజ్ అనే ఒక ఎంజైమ్ విడుదల అవుతుంది. ఇది అరుగుదలకీ, అనవసరమైన కొవ్వు కరగడానికీ ఉపయోగపడుతుంది. దీంతోపాటు గర్భిణీ స్త్రీలకు అవసరమైన ఫోలిక్ యాసిడ్ నానబెట్టిన బాదంలో సమృద్ధిగా ఉంది. చెడు కొలెస్ట్రాల్‌కి చెక్ చెప్పే బాదం గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. బాదంలో యాంటీ ఆక్సిడెంట్స్ సమృద్ధిగా ఉంటాయి. వీటిలో ఉండే విటమిన్ ఇ యాంటీ ఆక్సిడెంట్ గా పనిచేసి ఫ్రీ రాడికల్స్ వల్ల జరిగే నష్టాన్ని తగ్గించి వయసు కనపడనివ్వకుండా చేస్తుంది.బాదం పప్పులు పోషకాలలోనే కాదు, వంటకాలలో వాడుకోడానికి కూడా పనికొస్తాయి. బాదం ఒమేగా 3, విటమిన్ ఇ లాంటి పోషకాలతో సమృద్ధమైంది. బాదం తిన్నాక నిండుగా అనిపించి తొందరగా ఆకలి వేయదు. పాయసం మీద సన్నని పలుకులుగా చేసి చల్లినా, నూరి కుర్మా లో వాడినా, నానబెట్టి రుబ్బి బాదం పాలు తయారుచేసినా అందరూ ఇష్టపడతారు. బాదంలో అద్భుతమైన పోషక గుణాలు ఉన్నాయి. ఈ లాభాలన్నిటినీ పొందాలంటే వాటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం అవసరం. ఇలా చేయడం వల్ల ఆరోగ్యకరమైన జీవితం మన సొంతం అవుతుందని డైటీషియన్స్



చెబుతున్నారు.బాదం పప్పులు అధిక పోషకాహారాన్ని అందిస్తాయి. వీటిలో యాంటీఆక్సిడెంట్లు, ఉంటాయి. బాదంలో ప్రొటీన్, ఫైబర్, విటమిన్ ఇ, కాల్షియం, జింక్ వంటి పోషకాలు ఉంటాయి. ఇవి మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది



రక్తంలో చక్కెర స్థాయిని సరిగ్గా ఉంచుతుంది. ఉన్నవారికి ఇది ఉపయోగకరంగా ఉంటుంది. మెగ్నీషియం సరైన మొత్తంలో తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ తగ్గుతుంది. ఇది గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బాదంపప్పును అనేక రకాలుగా తినవచ్చు. బాదం టీని కూడా తయారు చేసుకోవచ్చు. ఇది రుచికరమైనది మాత్రమే కాదు చాలా ఆరోగ్యకరమైనది కూడా.దీర్ఘకాలిక వ్యాధులను నివారించడం, మంటను తగ్గించడం, వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదింపజేయడం వంటి సామర్థ్యాలు బాదం టీ సొంతం. ఫైటోస్టెరాల్స్ లాంటి అనేక యాంటీఆక్సిడెంట్లు, అలాగే విటమిన్ ఇ చర్మంలోని ఫ్రీ రాడికల్స్ ప్రభావాలను తగ్గిస్తుంది. బాదం టీ మూత్రపిండాల ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది. ఇది జీవక్రియను వేగవంతం చేయడంలో కూడా సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్లు ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. ఇది ఆక్సీకరణ ఒత్తిడి, గుండె జబ్బులు, ఆర్థరైటిస్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# కూర్చోవడం అంటే మరణాన్ని ఆహ్వానించడమే!

"ఇది తిను.. అది తినొద్దు.. అంటూ ఒకటే సోది. మన తాతముత్తాతలు హాయిగా అన్నీ తిన్నారు. ఇప్పుడే పనిలేని వాళ్లు అది తొనొద్దు... ఇది తినొద్దు... అంటూ ప్రచారం చేస్తున్నారు. హాయిగా అన్నీ తినండి "…. ఇదీ…. వాట్సాప్ లో ఆహార ప్రియులు ఫార్వర్డ్ చేసుకొని తుత్తి పొందే మెసేజ్ !

### ఎంతమంది తాతలేంటి ?

మనిషి పుట్టింది నలభై లక్షల సంవత్సరాల క్రితం. అంటే మనకందరికీ ఒక కోటి ఇరవై లక్షల మంది తాతలున్నారు. వారి జీవన విధానం మనల్ని ప్రభావితం చేస్తుంది. మనకు ఇష్టమున్నా , లేకున్నా తప్పదు.. తప్పించుకోలేము. అదే సూక్ష్మ పరిణామక్రమం ! అదే సైన్స్ !

**1. కూర్చోవడం అంటే మరణాన్ని ఆహ్వానించడమే!** మనిషి నాగరికుడయ్యింది అయిదు వేల సంవత్సరాల క్రితం మాత్రమే. నలభై లక్షల్లో అయిదువేల సంవత్సరాలంటే ఎంత ? ఒక శాతం కూడా కాదు. ఒక శాతంలో పదోవంతు. అంటే సముద్రంలో నీటి బొట్టు.అంటే మనిషి తన మనుగడలో తొంబై తొమ్మిది పాయింట్ తొమ్మిది తొమ్మిది శాతం సమయం వేట - ఆహార సేకరణ లో గడిపేశాడు . అంటే పొద్దునే లేస్తే మగాళ్లు వేట. మహిళలు ఇంటిపని, పిల్లల సంరక్షణ, ఆహార సేకరణ. పగటి పూట కూర్చోవడం అరుదుగానే .ఏదో బాగా అలిసినప్పుడు కాసేపు రాత్రి పూట పడుకోవడం మానవ శరీరం అందుకు తగ్గట్టుగానే తయారయ్యింది. నడుస్తూ, పరుగెత్తుతూ, ఎక్కుతూ, దిగుతూ మన తాతలు పగలు గడిపేశారు ఇప్పుడేమో తీరిక. ఆఫీస్ పని ఉన్నా కూర్చొని చేయడమే . ఇక ఇప్పుడు కొత్తగా వర్క్ ఫ్రొం హొమ్. ఇంటినుంచి బయటకు వెళ్ళేపని లేదు. సోఫాలో, కుర్చీలో, మంచం లో అరుగు పైన గంటలు గంటలు కూర్చోవడమే. అదిగో అక్కడే సమస్య వచ్చింది .మన పూర్వీకులు మనకు సాధించి పెట్టింది.. తిరగడానికి అనువైన శరీరం. మనం .. లేదా మన తండ్రులు.. అంటే లింగులిటుకు అంటూ రెండు తరాలు మాత్రం .. కూర్చోవడం.. అదీ కాసేపు కాదు.. గంటలు గంటలు! మన బాడీ అందుకు తగ్గట్టు లేదు.. అందుకే.. బిపి.. షుగర్.. వెన్ను నొప్పి.. మోకాలు నొప్పి.. ఊబ కాయం.. హృద్రోగం .. అబ్బో ఒకటా రెండా ? సమస్యలే సమస్యలు సరే గుప్పెడు మాత్రలు ఉన్నాయి. ….. వేసుకొంటే పరిస్థితి రోజురోజుకు దిగజారుతుంది . వేసుకోకపోతే ఇంకో సమస్య . మరి పరిష్కారం ? కనీసం రోజుకు గంట నడక .. శరీరం అలసి పోయేలా శారీరిక శ్రమ. నడక ఎంత అవసరమో ఇరవై నాలుగు గంటలు ఎకానమీ క్లాసులో తన సీట్ లో కూర్చొని ఇండియా నుంచి అమెరికా విమానాశ్రయం లో అప్పుడే దిగిన ప్రయాణికుడిని అడుగు చెబుతాడు .

**2. ఒంటరి తనమంటే మానసిక అనారోగ్యానికి దగ్గరి దారి :** మనిషి సంఘ జీవి . మన పూర్వీకులు వేట ఆహార సేకరణ దశలో జట్లుగా సమిష్టి జీవనం గడిపారు . జట్టు అంటే ఆంగ్లం లో బ్యాండ్ . ఒక్కో జట్టు లో సుమారుగా ముప్పై నలభై మంది ఉండేవారు . ఒక విధంగా చెప్పాలంటే జట్టు ఉమ్మడి కుటుంబంకన్నా పెద్దది.జట్టులోని సభ్యుల మధ్య సహకారం.. సమన్వయం.. శ్రమ విభజన.. పరస్పరత ఉండేది . మనిషి నాగరీకుడు అయ్యి వ్యవసాయం వచ్చాక ఉమ్మడి కుటుంబాలొచ్చాయి.భార్య భర్త పిల్లలు మాత్రమే ఉన్న కుటుంబాన్ని కేంద్రక కుటుంబం అంటారు . ఇది కేవలం చివరి రెండు తరాలు మాత్రమే . కేంద్రక కుటుంబాలే మానవ మనుగడకు ముఖ్యంగా పిల్లల పెంపుదలకు అనుకూలం కాదు అనుకొంటుంటే ఇప్పుడు సరి కొత్త కుటుంబాలు . తల్లి లాప్ టాప్ లో లేదా టీవీ ముందు .. తండ్రి సెల్ ఫోన్ లేదా కంప్యూటర్ ముందు . పిల్లలల తో మాటాడే సమయం ఉండదు . వారి చేతిలో సెల్ ఫోన్ .

అక్కడే అన్ని అరిష్టాలు మొదలు .

అంతేనా ? మనిషి ఒంటరిగా గడిపింది ఎప్పుడు ? ఇప్పుడేమో ఎదిగిన పిల్లలు అమెరికాలోనో ఆస్ట్రేలియాలోనో .. కనీసం ఆఫీస్ లాంటి వాటికి పోయినా అదో రకం .. వర్క్ ఫ్రొం హొమ్ .. రిటైర్మెంట్ తరువాత జీవనం మనిషి ఒంటరి వాడయ్యాడు . పక్కన ఎవరైనా ఉన్నా మాట్లాడరు.చేతిలో సెల్ ఫోన్ ." ఖాళీ బుర్ర .. దెయ్యాల కొంప "అనే ఆంగ్ల సామెత ఉండనే వుంది . ప్రతి ఇంట్లో ఒక సైకో తయారవుతున్నాడంటే తప్పు .. మన తాతలదే . కానీ అదే మన ancestry. తప్పదు.. అదే నీ పరిణామ క్రమం.. అదే నీ బతుకు.. మారాలంటే కనీసం లక్ష సంవత్సరాలు కావాలి .

# తెలంగాణ బీజేపీలో
# ఎంపీ సీట్లపై పీటముడి

సెగ్మెంట్ నుంచి బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ పోటీకి సై అంటున్నారు. ఆయన హైకమాండ్ నుంచి ప్రయత్నిస్తున్నారు. అయితే మల్కాజిగిరి నుంచి పోటీ తీవ్రంగా ఉంది. పి.మురళీధర్‌రావు, పేరాల శేఖర్‌రావు, ఎన్.రామచందర్‌రావు, కూన శ్రీశైలంగౌడ్, డా.ఎస్.మల్లారెడ్డి, టి.వీరేందర్‌గౌడ్, సామ రంగారెడ్డి, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు హరీశ్‌రెడ్డి తదితరులు ఇక్కడి నుంచి ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవేళ మల్కాజ్‌గిరి టికెట్ ఇవ్వడానికి వీలుపడని పక్షంలో జహీరాబాద్, మెదక్ నుంచి అయినా పోటీ సిద్ధమే అన్న సంకేతాలు ఈటల ఇచ్చినట్టు సమాచారం. జహీరాబాద్ నుంచి పోటీకి అవకాశం కల్పించాలని కొంత మంది వ్యాపారవేత్తలు ప్రయత్నిస్తున్నారు. వీరశైవ లింగాయత్ సమాజ్‌కు చెందిన జాతీయనేత అశోక్ ముస్తాపురె, అక్కడి ప్రజల్లో గుర్తింపు ఉన్న సోమయప్ప స్వామిజీ, చీకోటి ప్రవీణ్ పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయి.

### వరంగల్ నుంచి మందకృష్ణకు చాన్స్ ఇస్తారా.?

వరంగల్ ఎంపీ టికెట్ ఇస్తే బీజేపీలో చేరి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ చెబుతున్నారని సమాచారం. మాజీ డీజీపీ కృష్ణప్రసాద్, మరికొందరూ ఇదే సీటుకు పోటీపడుతున్నారు. నాగర్‌కర్నూల్ స్థానానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బంగారు శ్రుతిని బరిలో దింపవచ్చునని లేదంటే ఎవరినైనా కొత్త అభ్యర్థిని తెరపైకి తీసుకొచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్ ఎంపీగా ఎమ్మెల్యే రాజాసింగ్‌ను పోటీ చేయిస్తే అనూహ్య ఫలితాలు సాధించవచ్చునే చర్చ పార్టీవర్గాల్లో జరుగుతోంది. గత ఎన్నికల్లో పోటీ చేసిన భగవంత్‌రావు పేరు కూడా పరిశీలనలో ఉంది. చాలా నియోజకవర్గాల్లో బలమైన అభ్యర్థులు ఉన్నప్పటికీ వర్గ పోరాటం పెద్ద సమస్యగా మారింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత అంతర్గత సమావేశానికి అమిత్ షా ఒక్క సారి మాత్రమే వచ్చారు. ఇక హైకమాండ్ ఎలాంటి దృష్టి పెట్టలేదు. లోక్ సభ ఎన్నికల కోసం దేశమంతా దృష్టి పెట్టాల్సి రావడంతో తెలంగాణపై ఎక్కువ సమయం కేటాయించలేకపోతున్నారు.

# అరెస్టు చేసినా తలవంచను

కోరుకుంటోందని కానీ, తాము తలవంచమని కేజ్రీవాల్ అన్నారు. ఈడీ, సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలను ఆప్నేతలపైకి ఉసిగొల్పారని కేజ్రీవాల్ ఆరోపించారు. కాగా, ఢిల్లీ మంత్రి ఆతిశీకి నోటీసులు ఆప్ శాసనసభ్యులను కొనుగోలు చేసేందుకు బీజేపీ యత్నిస్తోందన్న ఆరోపణల కేసులో నోటీసులు అందించేందుకు ఢిల్లీ క్రైమ్ బ్రాంచ్ పోలీసులు ఆదివారం మంత్రి ఆతిశీ ఇంటికి వచ్చారు. అయితే ఆ సమయంలో ఆమె ఇంట్లో లేరని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. నోటీసులు అందజేయడానికి మరోసారి వస్తామని చెప్పారు. కానీ, తమ కార్యాలయ సిబ్బందికి ఆ నోటీసులు అందించాలని ఆతిశీ కోరినా పోలీసులు నిరాకరించినట్లు సమాచారం. ఇదే కేసు దర్యాప్తులో భాగంగా సీఎం కేజ్రీవాల్‌కు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు శనివారం నోటీసు అందజేశారు. ఆరోపణలకు సంబంధించి మూడు రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని అందులో స్పష్టం చేశారు. దీంతోపాటు బీజేపీ నేతలు సంప్రదింపులు జరిపిన ఆప్ శాసనసభ్యుల పేర్లను వెల్లడించాల్సిందిగా కోరారు. కాగా, తమ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ యత్నిస్తోందని జనవరి 27న కూడా సీఎం కేజ్రీవాల్, మంత్రి అతీశీ ఆరోపించిన విషయం తెలిసిందే.

# ఆమ్రపాలికి కీలక బాధ్యతలు

శాఖ ముఖ్య కార్యదర్శి, మెట్రో పాలిటన్ కమిషనర్ డాక్టర్ ఎం.దానకిషోర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆమ్రపాలి ఇప్పటికే హెచ్ఎండీఏ ఐటీ, ఎస్టేట్ విభాగాలతోపాటు మూసీ రివర్ ఫ్రంట్ డెలవలప్‌మెంట్ ఎండీగా కూడా కొనసాగుతున్నారు. గతంలో ఆమె కేంద్రంలో విధులు నిర్వహించారు. ఎన్నికలు ముగిసి కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణకు తిరిగి వచ్చారు. హెచ్ఎండీఏ కమిషనర్‌గా రేవంత్ రెడ్డి సర్కారు కీలక బాధ్యతలు అప్పగించింది. రెండు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశవ్యాప్తంగా అత్యంత చురుకైన ఐఏఎస్ లలో ఆమె ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారు. విశాఖపట్నంలో విద్యాభ్యాసం అనంతరం 2010లో యూపీఎస్సీ సివిల్స్ లో సత్తా చాటారు. 39వ ర్యాంకు సాధించారు. తర్వాత ట్రైనీ ఐఏఎస్ గా, జాయింట్ కలెక్టర్ గా, నగర కమిషనర్ గా పనిచేశారు. 2018 సంవత్సరంలో వరంగల్ జిల్లా అర్బన్, రూరల్ కలెక్టర్ గా పనిచేశారు. అనంతరం డిప్యుటేషన్ పై ప్రధాన మంత్రి కార్యాలయంలో కీలక బాధ్యతల్ని నిర్వర్తించారు. మున్సిపల్, అర్బన్ డెవలప్‌మెంట్ విభాగం ముఖ్య కార్యదర్శి ఎం.దానకిషోర్ హెచ్ఎండీఏ కమిషనర్‌గా కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 6న హెచ్ఎండీఏపై పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించబోతున్నారు. శనివారం హెచ్ఎండీఏ కార్యాలయానికి వచ్చిన ఆయన వివిధ ప్రాజెక్టుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.

### వైజాగ్ రైల్వే జోన్ ప్రకటించినా
# ఎందుకు సాకారం కావడం లేదు

రాష్ట్రం స్థలం ఇవ్వలేదన్న కారణం మాత్రం పదే పదే చెబుతోంది. రైల్వే వైర్‌లెస్ కాలనీలో ప్రత్యామ్నాయ స్థలం 30 ఎకరాలకుపైనే ఉందని, దీనికి డిపిఆర్‌లో కూడా ఆమోదం లభించిందని రాష్ట్ర ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. అదే సమయంలో విశాఖకు ప్రధాని నరేంద్ర మోడీ వచ్చినప్పుడు రైల్వే జోన్ పనుల ప్రారంభానికి చిహ్నంగా శిలాఫలకం సిద్ధం చేసి, ఆ క్రెడిట్ రాష్ట్ర ప్రభుత్వానికి దక్కుతుందన్న బిజెపి నేతల అభ్యంతరాలతో ఆ కార్యక్రమాన్ని రద్దు చేశారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

### స్థలంపై వివాదాన్ని పరిష్కరించని రాష్ట్రం

విశాఖలో బిఆర్‌టిఎస్ కోసం రైల్వే నుంచి గతంలో 26 ఎకరాలను గ్రేటర్ విశాఖ కార్పొరేషన్ తీసుకుంది. అందుకు బదులుగా రైల్వేకు ముడసర్లోవ వద్ద సర్వే నెంబరు 57 నుంచి 59 పి, 61పి, 62 పి, 63, 64, 65లో 52 ఎకరాలు కేటాయించింది. 2018లో ఆ స్థలం వద్ద కంచె వేసేందుకు రైల్వే అధికారులు వెళ్లగా ఆ భూముల్లో ఉన్న రైతులు అభ్యం తరపెట్టారు. ఆ సమయంలో సర్వే 27 ఎకరాలు క్లియర్‌గా ఉందని తేలింది. మిగిలిన స్థలం ఆక్ర మణలో ఉన్నట్లు గుర్తించారు. దీనికోసం రైల్వే అధికారులు, జివిఎంసి కలిసి జాయింట్ సర్వే చేసేందుకు 2022 నవంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ నుంచి రైల్వే డిఆర్‌ఎం కార్యాలయానికి లేఖ రాశారు. రైల్వేకు అవసరమైన భూమిని తీసుకునేందుకు సర్వేలో పాల్గొనాలని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. దఫదఫాలుగా పిలిచినా రైల్వే అధికారులు హాజరు కాలేదు. మరలా జివిఎంసి కమిషనర్ నుంచి 2023 డిసెంబరు 23న కూడా రిమైండర్ పంపారు. కానీ, రైల్వే స్పందించలేదని కలెక్టర్ చెబుతున్నారు. నిజానికి వైర్‌లెస్ కాలనీలో ఐదు ఎకరాల్లో జోన్ కార్యాలయ భవనాల నిర్మాణానికి సరిపోతుందని ప్రభుత్వ అధికారులు చెబుతున్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి కనీసం సమాధానం చెప్పే పరిస్థితి కూడా లేదు. అందుకే సైలెంట్‌గా ఉంటోంది.

### కూడబలుక్కున్నట్లుగా కేంద్రం, రాష్ట్రం తీరు

రైల్వేజోన్ ఏర్పాటుకు భూమే సమస్య అయితే పరిష్కరించడం ఏపీ సర్కార్ కు పెద్ద సమస్య కాదు. ఎందుకంటే విశాఖలో వేల ఎకరాల భూలావాదేవీలను ఇట్టే ప్రభుత్వం చేస్తోంది. ఉన్న భూమిలో వివాదాలు పరిష్కారం చేసి రాష్ట్రం ఇస్తే సరిపోతుంది. గత సార్వత్రిక ఎన్నికలకు ముందు దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఇస్తున్నట్లు ప్రకటించి ఉన్న వాల్తేరు రైల్వే డివిజన్‌ను ఎత్తేసింది. 200 కిలోమీటర్లలోపు విజయవాడ డివిజన్ ఉండగా, వాల్తేరు రైల్వే ఎందుకని తీసేశారు. విజయవాడ డివిజన్లో వాల్తేరు డివిజన్లోని సగభాగాన్ని కలిపారు. ఇది కూడా వివాదాస్పమయింది. మొత్తంగా రైల్వేజోన్ ఏర్పాటు చేయాలన్న చిత్తుశుద్ధి కేంద్రానికి చేసిన ప్రకటన ప్రకారం ఏర్పాటు చేయించుకోవాలన్న పట్టుదల రాష్ట్రానికి లేకపోవడంతో ఉత్తరాంధ్ర నష్టపోతోంది. యువత ఉద్యోగావకాశాలను కోల్పోతున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి.

# నిర్మాణం నుంచి నిర్వహణ వరకూ అన్నీ లోపాలే

నాలుగు నెలలకే సమస్యలు తలెత్తినట్టుగా విజిలెన్స్ అధికారులు తేల్చినట్టు సమాచారం. నిర్మాణం పూర్తయి ప్రాజెక్ట్ ప్రారంభించిన తర్వాత అంచనా విలువను 1,353 కోట్లు పెంచినట్టుగా రిపోర్టులో పేర్కొన్నట్టు తెలుస్తోంది. ఇంజనీర్లు కాంట్రాక్ట్ కంపెనీ చెప్పింది చేశారని అధికారులు తెలిపారు. బిల్లుల చెల్లింపు, పెరిగిన ధరల వర్తింపు, నిర్మాణ గడువు పొడిగించడం అన్నింటా నిబంధనలు ఉల్లంఘించినట్టుగా అధికారులు రిపోర్టులో తేల్చినట్టు సమాచారం. బ్యారేజీ నిర్మాణ గడువును 6 సార్లు పొడిగించినట్టుగా పేర్కొన్నారు. 2021 సెప్టెంబర్ 6 నిర్మాణ వ్యయాన్ని 3260 కోట్ల నుంచి 4613 కోట్లకు పెంచుతూ గత ప్రభుత్వం జీవో 330 జారీ చేసినట్టుగా విజిలెన్స్ అధికారులు పేర్కొన్నట్టు సమాచారం. డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్‌పై గందరగోళం ఏర్పడిందని పని పూర్తయినట్లు 3 సార్లు ధ్రువీకరణ పత్రాలు విడుదల చేసినట్టు పేర్కొన్నారు. దాంతో డిఫెక్ట్ లయబిలిటీ పీరియడ్ ఎప్పుడు మొదలైందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నట్టుగా అధికారులు చెప్పుకొచ్చారు. పెండింగ్ పనుల వల్ల బ్యారేజీకి పలు చోట్ల నష్టం వాటిల్లిందని కాంట్రాక్టు కంపెనీకి గత ప్రభుత్వం లేఖలు రాసిందని ఆగమేఘాలపై బిల్లులు చెల్లించిందని విజిలెన్స్ అధికారులు తేల్చారు.

# ముగిసిన కేబినెట్ భేటీ

రాష్ట్ర చిహ్నంలోనూ మార్పులు చేపట్టనున్నాట్టు వెల్లడించారు. తెలంగాణ ఆత్మ కనిపించే విధంగా రాష్ట్ర రాజముద్రను ఏర్పాటు చేయనున్నట్టు చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రేవంత్ రెడ్డి మరో రెండు గ్యారెంటీ స్కీములను ప్రకటించనున్నారని స్పష్టం చేశారు. అనంతరం శ్రీధర్ బాబు మాట్లాడుతూ కొడంగల్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీని ఏర్పాటు చేశామన్నారు. ఐటీఐ కాలేజీలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్‌గా అప్‌గ్రేడ్ చేయాలని, నూతన హై కోర్టుకు భూ కేటాయింపుపై కూడా కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ఆరు గ్యారెంటీల విషయంలో అనుమానాలు అక్కర్లేదని గత ప్రభుత్వం తెలంగాణ ఖజానాను ఖాళీ చేసినా వెనక్కి తగ్గమని మాటిచ్చారు. వ్యవసాయ శాఖలోని ఖాళీలను నింపాలని నిర్ణయించామని ఉద్యోగాల భర్తీ అంశంపై కసరత్తు చేస్తున్నామని సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. అహంకారపూరితమైన చిహ్నాలను మార్చాలని కేబినెట్ నిర్ణయించిందన్నారు.

# ఎవడు ఏందో..తేల్చుకుందాంరా

పదాలను కూడా వాడుతూ మాజీ సీఎం కేసీఆర్‌పై ఘాటు విమర్శలు చేశారు రేవంత్ రెడ్డి. కృష్ణా, గోదావరి జలాల పంపకాలు, ప్రాజెక్టుల అప్పగింతల వ్యవహారం మొత్తం మామాఅలుళ్ల నేతృత్వంలోనే జరిగిందంటూ అటు కేసీఆర్, ఇటు హరీశ్ రావుపై తీవ్ర ఆరోపణలు చేశారు. తమ తప్పులను కప్పిపుచ్చుకునేందుకే కేటీఆర్, హరీశ్ రావు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. విభజన చట్టంలో కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల నిర్వహణ, ఇతర అంశాలపై గతంలో కేంద్రం స్పష్టతనిచ్చిందని రేవంత్ గుర్తు చేశారు. కేసీఆర్ ఎంపీగా ఉన్న సమయంలోనే విభజన చట్టంలో ఆ అంశాలను పొందుపర్చినట్టు పేర్కొన్నారు. కేసీఆర్ సూచన మేరకే అప్పట్లో ఈ చట్టాన్ని రూపొందించారని రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.కృష్ణా నీటి పంపకాల వల్ల తెలంగాణకు ఏదైనా నష్టం జరిగితే అందుకు కేసీఆర్‌దే పూర్తి బాధ్యత అని రేవంత్ రెడ్డి తెలిపారు. 2015లో జరిగిన కేఆర్ఎంబీ భేటీలో తెలంగాణకు 299 టీఎంసీల నీళ్లు చాలని కేసీఆర్ అంగీకరిస్తూ సంతకం చేసినట్టు రేవంత్ పేర్కొన్నారు. కృష్ణా ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగిస్తామంటూ బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకారం తెలిపిందంటూ పలు పత్రాలను మీడియా ముందు ప్రదర్శించారు. ప్రాజెక్టులను అప్పగించి నిర్వహణ ఖర్చును కూడా కేటాయించారని, తెలంగాణ రావాల్సిన నీటిని ఏపీకి ధారాదత్తం చేసిన వ్యక్తి కేసీఆర్ అంటూ ధ్వజమెత్తారు. 2014లో మంత్రి హరీశ్ రావు, 2019 తరువాత కేసీఆరే ఇరిగేషన్ మంత్రులుగా ఉన్నారని అప్పటి నుంచి అదే విధంగా నీటి కేటాయింపులు జరుగుతున్నాయని వివరించారు.ఇదే క్రమంలో త్వరలో జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు మాజీ సీఎం కేసీఆర్ రావాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సమావేశాల్లో నీటి ప్రాజెక్టులపై శ్వేత పత్రం విడుదల చేసి చర్చ చేపడతామన్నారు. ఎలాంటి కుంటి సాకులు చెప్పకుండా సమావేశాలకు వచ్చి ప్రజలకు నిజానిజాలు చెప్పాలని కేసీఆర్‌కు రేవంత్ రెడ్డి ఓపెన్ ఛాలెంజ్ చేశారు. ఎంత సమయం కావాలంటే అంత సమయం ఇస్తామని ఒక్క నిమిషం కూడా మైక్ కట్ చేయమన్నారు. ఎవడు తెలంగాణకు అన్యాయం చేశాడో ఎవడు రాష్ట్రాన్ని వంచించాడో తేల్చుదాం రావాలంటూ సవాల్ విసిరారు. కేసీఆర్‌తో పాటు హరీశ్ రావు, కేటీఆర్, కవిత కూడా చర్చకు రావాలని ప్రభుత్వం వైపు నుంచి ఉత్తమ్ కుమార్ రెడ్డి, తాను మాత్రమే మాట్లాడతామన్నారు రేవంత్ రెడ్డి.మరోవైపు కేసీఆర్, జగన్ మధ్య లోపాయికారి ఒప్పందాలు జరిగాయని రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాయలసీమ, పోతిరెడ్డిపాటు, ముచ్చుమర్రి ప్రాజెక్టులకు జగన్ ప్రభుత్వం నీటి మళ్లించుకుపోయేందుకు కేసీఆర్ సహకరించారని ఆరోపించారు. అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి, ఇప్పుడు జగన్ రెడ్డి తెలంగాణ నీటిని ఏపీకి మళ్లించుకుపోయాయన్నారు. ఇక ఎన్నికల సమయంలో ఏపీ పోలీసులు నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆక్రమించటంపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ చేతకానితనం వల్లే ఆ రోజు ఏపీ పోలీసులు నాగార్జున సాగర్ ప్రాజెక్టును ఆక్రమించారని ఇప్పుడు జగన్ మోహన్ రెడ్డిని రమ్మనండి చూస్తాం అంటూ ఛాలెంజ్ విసిరారు.

### ఏపీలో రైతులకు
# జగన్ సర్కార్ శుభవార్త

గ్రామీణాభివృద్ధి, వ్యవసాయశాఖ, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. మిచౌంగ్ తుఫాన్‌తో పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఇతర పరిహారానికి నిధులు ఈ నెలలో విడుదలవుతాయని కేఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు త్వరలోనే నిధులు కేటాయిస్తామన్నారు. వేసవిలో గ్రామాలు, పట్టణాల్లో తాగు నీటికి ఇబ్బంది లేకుండా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. కరవు ప్రభావిత ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల కల్పనకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వాస్తవానికి సంక్రాంతిలోగా రైతుల ఖాతాల్లోకి ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేస్తామని ప్రభుత్వం తెలిపింది. కానీ కొన్ని అనివార్య కారణాలతో సాధ్యం కాలేదు.. ఈ నెలలో డబ్బుల్ని జమ చేస్తామంటోంది ప్రభుత్వం.

# సర్దుబాటుపై వచ్చేసిన క్లారిటీ.. సర్దిచెప్పడమే తరువాయి


వచ్చిందని తెలుస్తోంది. ఇప్పటికే టీడీపీ అధినేత చంద్రబాబు రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించగా పవన్ కళ్యాణ్ సైతం రాజోలు, రాజానగరం స్థానాల్లో జనసేన పోటీ చేస్తుందని ప్రకటించారు. రిపబ్లిక్ డే సందర్భంగా ఈ విషయాన్ని ప్రకటించారు జనసేనాని. అయితే పొత్తు ధర్మం ప్రకారం సంప్రదింపులు జరపకుండా ఏ పార్టీ కూడా అభ్యర్థులను ప్రకటించకూడదని పవన్ వ్యాఖ్యానించారు. టీడీపీ రెండు స్థానాలకు అభ్యర్థులను ప్రకటించడంతో తాము కూడా రాజోలు, రాజానగరం స్థానాల్లో పోటీచేస్తామని ప్రకటించారు. దీంతో రెండుపార్టీల మధ్య చెడిందని, టీడీపీ, జనసేన పొత్తు సాధ్యమయ్యే పనికాదంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. వైసీపీ నేతలు కూడా ఈ విషయమై విమర్శలు చేశారు. ఇకనైనా చంద్రబాబు సంగతిని పవన్ అర్థం చేసుకోవాలంటూ అంబటి రాంబాబు లాంటి నేతలు వ్యాఖ్యానించారు. ఈ పరిస్థితుల్లోనే ఆదివారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మధ్య భేటీ జరిగింది. ఈ సమావేశంలో పొత్తులో భాగంగా జనసేనకు ఎన్నిసీట్లు ఇవ్వాలి ఏయే స్థానాల్లో గెలిచే అవకాశాలున్నాయనే దానిపై సర్వే నివేదికల గురించి కూడా చర్చించారని తెలిసింది. జనసేనకు 25 నుంచి 30 స్థానాలు కేటాయించాలని టీడీపీ భావిస్తుండగా ఇంకొన్ని స్థానాలు కావాలంటూ ఆదివారం నాటి సమావేశంలో పవన్ కళ్యాణ్ చంద్రబాబుకు చెప్పినట్లు సమాచారం.

అలాగే ఉభయగోదావరి జిల్లాలో సగం సీట్లు అడిగినట్లు తెలిసింది. పార్టీలో టికెట్ ఆశావహుల సంఖ్య పెరుగుతున్న విషయాన్ని కూడా చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. మరోవైపు పొత్తులో భాగంగా సీట్లు రాని నేతలకు ఏరకంగా సర్దిచెప్పాలనే దానిపైనా పవన్ కళ్యాణ్, చంద్రబాబు సమాలోచనలు జరిపినట్లు తెలిసింది. జనసేన పోటీ చేసేచోట్ల టీడీపీ నేతలకు, టీడీపీ బరిలో ఉండే స్థానాల్లో జనసేన లీడర్లకు సర్దిచెప్పాలని నిర్ణయించారు. అలాగే పొత్తుల లెక్కలపై ఓ క్లారిటీ వచ్చిందనీ, ఒకట్రెండు రోజుల్లో దీనిపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని తెలిసింది. ఉమ్మడి మ్యానిఫెస్టో, ఉమ్మడి సభలపై కూడా చంద్రబాబు, పవన్ ఏకాభిప్రాయానికి వచ్చారని, త్వరలోనే తేదీలను ప్రకటిస్తారని సమాచారం.

# ఓ ఆలోచన ఎందరికో
# ధైర్యాన్ని నూరి పోసింది

- చీకటి కుటుంబంలో వెలుగు నింపిన ఫరిదా రాజ్. - ఆమె ఆలోచన రోగులకు మందుగా మారింది.
- ఎన్నో ఏళ్ల కఠోర శ్రమ ఫలించింది. - గొప్ప పనికి శ్రీకారం, సాధించే వరకు పట్టు వదలని ఫరీదా . - ఎంఎస్ అంటే ఓ అద్భుతం అంటున్న వైద్యులు.






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ప్రాణాంతకమైన రుగ్మతలకు అందుబాటులో ఎన్నో ఔషధాలు ఉన్న దీర్ఘకాలిక సమస్యలతో బాధపడుతున్న వారిని సమాజంలో కోకొల్లలు తారసపడుతుంటారు.నిన్న సికింద్రాబాద్ బేగంపేటలోని తాజ్ వివంతాలో ఇండియా ఎంఎస్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అన్బ్రేకబుల్ స్పిరిట్- నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్ పేరుతో పుస్తకాన్ని ఆవిష్కరించారు. వక్తలు మాట్లాడుతూ నాన్-ఎంఎస్ ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ ద్వారా రచించిన పుస్తకం భారతదేశానికి పరిచయం చేశారు.అలిగే ఫరీదా రాజ్ ఉత్తర భారతం బొంబాయి ప్రాంతంలో జన్మించిన తాను గత ముప్పై ఐదు ఏళ్ళ క్రితం హైదరాబాద్ లో స్థిరపడ్డారు. ఆమె తన ఇంటి పక్కనే ఓ వ్యక్తి నరాలకు సంబంధించిన వ్యాధితో బాధపడడమే కాకుండా వంటరిగా మానసికంగా కృంగి పోతున్న దృశ్యాలను చూసి చలించిపోయారు ఫరీదా రాజ్. తాను స్వతహాగా వైద్యురాలు కాకపోయినా సమాజంలో ఉన్న కొంతమందికి అయిన సహాయ పడాలనే ఉద్దేశంతో అందరికి పనికొచ్చేలా పుస్తకాన్ని రచించారు. ఎంఎస్-మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను ఎంఎస్ రోగుల్ని మోస్ట్ స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను, ప్రస్తుతం అపోలో హాస్పిటల్స్‌లో పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్, అలాగే మీనా గుప్తా ఎంఎస్ రోగులు భీమా పరిధిలోకి తీసుకొనిరావాలని ప్రభుత్వాన్ని కోరుకున్నారు. ఈ సంవత్సరం "ఎంఎస్ డే" థీమ్ , భీమా మై ఎంఎస్ అని ఆమె చెప్పారు. ఆదివారం బేగంపేటలోని హెూటల్ వివంతలో ఇండియా ఎంఎస్ డేను నిర్వహించారు. ఈ సందర్భంగా అన్బ్రేకబుల్ స్పిరిట్ ం నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించడంతో పాటు పలువురు వక్తలు ఈ అంశంపై వారి అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఇది నాన్-ఎంఎస్ ప్రొఫెషనల్ శ్రీమతి ఫరీదా రాజ్ రచించిన భారతదేశంలోనే మొట్టమొదటి పుస్తకమని కొనియాడారు.ఇప్పటి వరకు ఈ పుస్తకాన్ని 500 మందికి పైగా అతిథుల సమక్షంలో సీఆర్పీఎఫ్ మాజీ డిజిపి దుర్గా ప్రసాద్, నిజాం వారసుల అసఫ్ జాహీ రాజవంశం 9వ అధిపతి , రౌనక్ యార్ ఖాన్, మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా వ్యవస్థాపకురాలు, చైర్‌పర్సన్ మీనా గుప్తా, డాక్టర్ సుధీర్ కుమార్, అపోలో హాస్పిటల్స్ నుండి న్యూరాలజిస్ట్ లాంఛనంగా ఆవిష్కరణలో పాల్గొన్నారు. సరైన రోగనిర్ధారణ, సకాలంలో చికిత్స, సంరక్షణ మద్దతుతో చాలా మంది వ్యక్తులు సుదీర్ఘమైన, చురుకైన ఆరోగ్యకరమైన జీవితాలను గడపవచ్చని ప్రజలకు తెలియజేయడం అలాగే రచయిత చెప్పిన పుస్తకం యొక్క లక్ష్యమని పేర్కొన్నారు. ఇది వ్యాధి గురించి అవగాహన కల్పించాలనే ఏకైక లక్ష్యంతో ఒక సామాన్యుని ప్రయోజనం కోసం సులభంగా చదవగలిగి అనుసరించే ఆకృతిలో వ్రాసిన ఆంగ్లంలో పుస్తకం. దీని ధర రూ. 249/- అమెజాన్‌లో ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంటుందన్నారు. మల్టిపుల్ స్క్లెరోసిస్ (ఎంఎస్)తో బాధపడుతున్న వ్యక్తులను ఎదుర్కొన్నప్పుడు ఫరీదా రాజ్ ప్రయాణం ఊహించని మలుపు తిరిగింది. ఈ ఎన్‌కౌంటర్ అంతగా తెలియని ఈ వ్యాధిపై వెలుగు నింపాలనే ఆమె ఆలోచన ముందుకు తీసుకువెళ్లేటట్లు ప్రేరణ కలిగించింది. "అన్‌బ్రేకబుల్ స్పిరిట్: నావిగేటింగ్ లైఫ్ విత్ ఎంఎస్," అనే పుస్తకం, పరిస్థితి వల్ల ప్రభావితమైన వారి జీవితాలను అర్థం చేసుకోవడానికి నిదర్శనంగా నిలుస్తుంది.ఈ పుస్తకం పాఠకులను మల్టిపుల్ స్క్లెరోసిస్‌తో జీవించే ప్రపంచంలోకి అంతర్దృష్టితో కూడిన ప్రయాణాన్ని ఆహ్వానిస్తుంది. ఇది ఎంఎస్ చిక్కులను, దాని ప్రాథమిక అంశాల నుండి వివిధ జీవిత దశల సంబంధాలపై దాని తీవ్ర ప్రభావాల వరకుపరిశోధిస్తుంది. ఎంఎస్ ప్రాథమిక అంశాలు, యువతపై దాని ప్రభావం, సంబంధాలు, పేరెంట్‌హుడ్ భయాలను ఎదుర్కోవడంలో సవాళ్లను అన్వేషించే అధ్యాయాలతో, ఈ పుస్తకం ఎంఎస్ భౌతిక, భావోద్వేగ, మానసిక కోణాలపై సమగ్ర దృక్పథాన్ని అందిస్తుంది.హృదయపూర్వక కథనాలు అలాగే వ్యక్తిగత అనుభవాల ద్వారా, రచయిత ఎంఎస్తో నివసిస్తున్న వారు ఎదుర్కొనే పోరాటాలు, విజయాలపై వెలుగులోకి వచ్చాయి, అలాగే ఈ ప్రయాణంలో సంరక్షకుల కీలక పాత్ర ఎంతో గానో ఉంటుందని ఆమె అభిప్రాయపడ్డారు.అదిగాక పాఠకులు ప్రతి పేజీని తిప్పినప్పుడు, వారు విలువైన అంతర్దృష్టులు, ఆచరణాత్మక సలహాలు ఎంఎస్ సవాళ్లను నావిగేట్ చేయడానికి వ్యక్తులను శక్తివంతం చేసే సంఘం భావాన్ని వెలికితీస్తారు. పుస్తకం అవగాహనను పెంపొందించడమే కాకుండా, పరిస్థితి యొక్క పరిమితులకు మించి విస్తరించే సహాయక మరియు సానుభూతిగల నెట్‌వర్క్‌ను నిర్మించడంలో మార్గదర్శకత్వాన్ని కూడా అందిస్తుంది."అన్బ్రేకబుల్ స్పిరిట్ అనేది ఎంఎస్ ఉన్న వ్యక్తులకు, వారి ప్రియమైనవారికి, ప్రతికూల పరిస్థితులలో మానవ ఆత్మ , స్థితిస్థాపకత గురించి లోతైన అవగాహనను కోరుకునే ఎవరికైనా ఒక ఆశాజ్యోతిగా నిలుస్తుంది. ఇది జ్ఞానం, కరుణ ఐక్యత శక్తికి నిదర్శనం. సంక్లిష్టమైన పరిస్థితి ద్వారా ఎదురయ్యే సవాళ్లను అధిగమించడం, చివరికి ధనిక, మరింత అనుసంధానిత జీవితం వైపు మార్గాన్ని ప్రకాశిస్తుంది.ఫరీదా, రచయిత్రి అనేక కోణాలు కలిగిన మహిళ. ఆమె నిశ్శబ్దంగా సమాజం కోసం చాలా ప్రభావవంతమైన పని చేసింది. రాజ్ మల్టిపుల్ స్క్లెరోసిస్ సొసైటీ ఆఫ్ ఇండియా -హైదరాబాద్ చాప్టర్ (ఎంఎస్ఎస్ఐ) ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్‌గా పనిచేస్తున్నారు. ఈ లాభాపేక్ష లేని సంస్థ మల్టిపుల్ స్క్లెరోసిస్ బారిన పడిన వ్యక్తుల సంక్షేమం కోసం పనిచేస్తుంది మరియు ఎంఎస్ఐఎఫ్ (మల్టిపుల్ స్క్లెరోసిస్ ఇంటర్నేషనల్ ఫెడరేషన్)తో అనుబంధంగా ఉంది.మల్టిపుల్ స్క్లెరోసిస్ (ఎంఎస్) అనేది కేంద్ర నాడీ వ్యవస్థ %శ%సిఎన్ఎస్%ర%ని ప్రభావితం చేసే దీర్ఘకాలిక నాడీ సంబంధిత రుగ్మత. ఇది చాలా కుటుంబాల జీవితాల్లో విధ్వంసం సృష్టిస్తున్న ఒక సంభావ్య వికలాంగ వ్యాధి అని పుస్తకావిష్కరణకు ముందు ఏర్పాటు చేసిన చర్చ పై క్లుప్తంగా వివరించారు డాక్టర్ సుధీర్. ఈ ప్యానెల్ చర్చను ఫస్ట్ క్లాస్ క్రికెటర్ మాజీ రంజీ క్రికెట్ ప్లేయర్ హరి మోహన్ మోడరేట్ చేశారు. ఎంఎస్- మల్టిపుల్ స్క్లెరోసిస్ రోగులను ఇకపై అలా పిలవాల్సిన అవసరం లేదు, నేను ఎంఎస్ పేషెంట్లను చాలా స్పెషల్ పేషెంట్స్ అని పిలుస్తాను అని అపోలో హాస్పిటల్స్‌లో ప్రస్తుతం పనిచేస్తున్న ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ సుధీర్ కుమార్ చెప్పారు. పుస్తకం గురించి డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ, ఈ పుస్తకంలో చాలా మంది వైద్యులకు తెలియలేనివి ఏ నాడీ సంబంధిత పుస్తకాలు మాట్లాడని చాలా విషయాలు ఉన్నాయి. చికిత్స మందులకు మించినది. చికిత్సకు మించిన విషయాలు ఈ పుస్తకంలో ఉన్నాయని ఆయన తెలిపారు. మీనా గుప్తా మాట్లాడుతూ ఎంఎస్ రోగులు భీమా పరిధిలోకి రారు. ప్రభుత్వం ఈ విషయం లో చొరవ తీసుకోవాలని అన్నారు. కాబట్టి ఈ సంవత్సరం ఎంఎస్ డే థీమ్ భీమా మై ఎంఎస్.ఎంఎస్ రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం నుంచి వికలాంగుల సర్టిఫికెట్లు పొందేందుకు సహకరించాలని ఆమె కోరారు.ఈకార్యక్రమం ప్రారంభంలో ఎంఎస్ గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు వీడియో ఫిల్మ్‌ను ప్రదర్శించారు.అలాగే ఈ కార్యక్రమంలో వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

# 'గేమ్ ఆన్' సినిమాపై మల్లారెడ్డి ప్రశంసలు




టాలీవుడ్ యువ హీరో గీతానంద్, నేహా సోలంకి ప్రధాన పాత్రల్లో నటించిన తాజా చిత్రం 'గేమ్ ఆన్' ఈ సినిమాకు దయానంద్ దర్శకత్వం వహించగా కస్తూరి క్రియేషన్స్ అండ్ గోల్డెన్ వింగ్ ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై రవి కస్తూరి ఈ సినిమాను నిర్మించారు. ఈ సినిమా నుంచి టీజర్‌తో పాటు ట్రైలర్‌లు విడుదల చేయగా ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ చిత్రం ఫిబ్రవరి 02న విడుదలై పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఇక ఈ సినిమా చూసిన ప్రేక్షకులతో పాటు విమర్శకులు కూడా మూవీ బాగుందని మంచి సైకలాజికల్ థ్రిల్లర్ అని ప్రశంసలు కురిపిస్తున్నారు. ఇదిలావుంటే.. తాజాగా ఈ సినిమా యూనిట్ భారాస ఎమ్మెల్యే, మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకుంది. అయితే ఈ సినిమా విజయం సాధించడం పట్ల చిత్రబృందాన్ని మల్లారెడ్డి అభినందించడంతో పాటు సినిమాపై ప్రశంసలు కురిపించాడు. "ఈ సినిమా చాలా బాగుంది. ఇందులో హీరోగా నటించిన గీతానంద్ చాలా బాగా నటించాడు. దర్శకుడు దయానంద్, నిర్మాత రవి కస్తూరి కలిసి మంచి సోషల్ మెసేజ్ ఇచ్చే సినిమా తీశారు. నేను కూడా సినిమా చూశాను చాలా బాగుంది. ఇలాంటి యువ నటుల తో పాటు, యువ దర్శకులను మనం ఎంకరేజ్ చేస్తే ముందు ముందు మరిన్ని మంచి సినిమాలు తీస్తారు. అందరూ ఈ సినిమా తప్పక చూడాలి" అంటూ మల్లారెడ్డి తెలిపాడు. ఇక ఈ సినిమా కథ విషయానికి వస్తే.. చనిపోదా మనుకున్న వ్యక్తి అనుకోకుండా ఓ గేమ్ ఆడాల్సి వస్తే అతని జీవితం ఎలాంటి మలుపులు తిరిగిందన్నదే ఈ చిత్ర కథాంశం. తొమ్మిది టాస్క్‌లు దాటుకుంటూ వెళ్లిన అతను చివరకు ఎలాంటి ఫలితం పొందాడన్నది ఈ మూవీ.

# సోషల్ మీడియాతో ప్రయోజనం ఏంటో ఇప్పటికీ అర్థం కాలేదు

బాలీవుడ్ భామ రిచా చద్దా టెలివిజన్‌లో గ్రాండ్‌గా కనిపించనుంది. సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న హిస్టారికల్ సీరియల్ 'హీరామండి'లో ఆమె కీలక పాత్ర పోషిస్తున్నది! బుల్లితెరపై అలరించడానికి సిద్ధమవుతున్న రిచా సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటుంది. 'నేను సోషల్ మీడియాలో చురుగ్గానే ఉంటాను. అయితే, దానివల్ల ప్రయోజనం ఏంటో ఇప్పటికీ అర్థం కాదు. మనం రియల్ లైఫ్‌ను వదిలేసి, ఇంటర్నెట్‌లో బతికేస్తున్నాం. కానీ, నేను మరీ అంతకాదు! నా అభిప్రాయాలు పంచుకునే వరకే దీనిని పరిమితం చేశాను' అని చెబుతున్నది రిచా. నటిగా ఎన్నో ఎగుడుదిగుళ్లు చూశానంటున్న ఆమె 'నటన అనుకున్నంత ఈజీ కాదు. కొన్నిసార్లు మనం ఎంచుకున్న పాత్ర చేయగలమా అన్న సందేహం వస్తుంది. ఈ విషయాన్ని ఎంతోమంది నటులను అడిగాను. వారంతా ఇదే అభిప్రాయాన్ని వెలిబుచ్చార'ని చెప్పుకొచ్చింది. సంజయ్ లీలా బన్సాలీ డైరెక్షన్‌లో పనిచేయడం గర్వంగా ఉందంటున్న రిచా.. మనీషా కొయిరాలా, అదితి రావు హైదరీ లాంటి తారాగణంతో కలిసి నటించడంపై సంతోషం వ్యక్తం చేస్తున్నది.



# పద్మశ్రీ వచ్చిన 'బలగం' కళాకారుడికి ఆర్థిక సహాయం అందించిన దిల్ రాజు

భారతదేశంలోని అత్యున్నత పౌరపురస్కారమైన పద్మా అవార్డులను కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్టాత్మక పురస్కారాలకు కేంద్రం ఎంపిక చేసింది. మొత్తం 34 మందికి ఈ పురస్కారాలను ప్రకటించగా.. అందులో ఐదుగురు తెలుగువాళ్లు ఉన్నారు. ఇందులో తెలంగాణకు చెందిన బుర్రవీణ కళాకారుడు దాసరి కొండప్ప కూడా ఎంపిక అయ్యాడు. దాదాపు 50 ఏళ్ళ నుండి బుర్రవీణ సంగీత పరికరంతో పలు పల్లెజానపదాలు పాడుతూ తెలంగాణ సంసృతిని చాటుతున్నారు దాసరి కొండప్ప. గత ఏడాది వచ్చిన బ్లాక్ బస్టర్ హిట్ తెలుగు మూవీ బలగంలో అయ్యో శివుడా ఏమాయె అనే పాట కూడా పాడి నటించారు కొండప్ప.ఇక పద్మ అవార్డు రావడం పట్ల ఇప్పటికే పలువురు సినీ ప్రముఖులతో పాటు రాజకీయ నాయకులు దాసరి కొండప్పకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. తాజాగా బలగం సినిమా యూనిట్ కూడా దాసరి కొండప్పని సన్మానించింది. ఎస్వీసీ (%వాతీఅ ఎవఅఎ్‌వంఝుతీఝ జతీమ్‌ఱశీఅం%) ఆఫీస్ కి వచ్చిన దాసరి కొండప్పని టాలీవుడ్ స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు సన్మానించాడు. అనంతరం ఆర్థిక సహాయం కింద లక్ష రూపాయల చెక్కును అందచేశారు. ఇక ఈ కార్యక్రమంలో దిల్ రాజుతో పాటు బలగం దర్శకుడు వేణు, తదితరులు పాల్గొన్నారు.



# నేను బతికే ఉన్నా.. కేన్సర్‌తో చనిపోలేదంటూ ట్విస్ట్ ఇచ్చిన పూనం!



వివాదాలకు కేరాఫ్‌గా ఉండే బాలీవుడ్ నటి పూనమ్ పాండే మరోమారు అభిమానులను షాక్‌కు గురిచేసింది. తన నకిలీ డెత్ స్టంట్ ప్రదర్శించి అందరూ నాలుక కరుచుకునేలా చేసింది. తాను చనిపోయినట్లు వ్యక్తిగత సిబ్బందితో శుక్రవారం ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ పెట్టించారు పూనమ్. తీరా శనివారం ఉదయం పూనమ్ పాండే మళ్లీ ఇన్‌స్టా వేదికగా ప్రత్యక్షమైంది. తాను ఎక్కడికీ పోలేదని, బతికే ఉన్నానంటూ వీడియోలో మాట్లాడుతున్న పూనమ్‌ను చూస్తూ అందరూ నోరెళ్లబెట్టారు. ఇప్పుడు వారంతా ఆమె తీరుపై మండిపడుతున్నారు. పబ్లిసిటీ కోసం ఆమె చేసిన మరో స్టంట్ అంటూ తిట్టిపోస్తున్నారు. అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వైకల్ క్యాన్సర్ నానాటికీ ప్రమాదకరంగా మారుతున్నదని, దానిపై అవగాహన కల్పించేందుకే చనిపోయినట్లు పోస్ట్ పెట్టించానని వెల్లడించింది పూనమ్. అయితే, స్వలాభం కోసం తాను చనిపోయినట్లు పోస్టు పెట్టిస్తే అది క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించినట్లు ఎలా అవుతుందంటూ సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. శనివారం ఉదయం పూనమ్ తాజా ఇన్‌స్టా పోస్టు ఇలా ఉంది.. 'మీ అందరితో ఒక ముఖ్యమైన విషయం పంచుకోవాలనుకుంటున్నా. నేను ఎక్కడికీ వెళ్లలేదు. బతికే ఉన్నా. గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో బాధపడుతున్న నేను ప్రాణాలు కోల్పోలేదు. కానీ, ఈ వ్యాధి ఇప్పటికే వేలాది మంది మహిళల ప్రాణాలు హరించింది. ఇది ఇతర క్యాన్సర్ల మాదిరిగా ప్రమాదకరం కాదు. దీన్ని నివారించడం సాధ్యమే. హెచ్‌పీవీ వ్యాక్సీన్ తీసుకోవడమో లేదా వ్యాధిని ముందస్తుగా గుర్తించడమో అవసరం. ఈ వ్యాధితో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు చాలా దారులున్నాయి. అందరికీ అవగాహన కల్పిద్దాం. నిశబ్దంగా ప్రాణాలను హరిస్తున్న ఈ డిసీజ్ గురించి తీవ్రస్థాయిలో చర్చ జరగాలన్న ఉద్దేశంతోనే నా మరణ వార్తను వ్యాపింపజేశాను. ఈ వార్త అందరినీ ఇబ్బంది పెడుతుందని తెలుసు. అందుకు నన్ను క్షమించండి' అని ఆమె పేర్కొన్నారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. దీన్ని చూసిన పలువురు నెటిజన్ల నుంచి మిశ్రమ స్పందన వస్తున్నది. ఏదైనా మంచిని చెప్పాలంటే మంచిగా చెప్పాలి కానీ, ఇలా ప్రజల భావోద్వేగాలతో ఆడుకోవడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయాన్ని మనిషి బతికి చెబితే ఇంతలా ప్రజల్లోకి చేరేది కాదని మరికొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఫ్లిన్ రెమెడియోస్ అనే జర్నలిస్ట్ ఈ ఘటనపై ఎఫ్ఐఆర్ నమోదు చేసి పూర్తి విచారణ చేపట్టాలని ముంబయి పోలీసులను ఎక్స్ వేదికగా కోరారు.

# రెండో రోజు పుంజుకున్న 'అంబాజీపేట మ్యారేజి బ్యాండు' కలెక్షన్స్.. ఎంతంటే?



కలర్‌ఫొటో ఫేం సుహాస్ నటించిన తాజా చిత్రం అంబాజీపేట మ్యారేజి బ్యాండు . దుశ్యంత్ కటికినేని దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఫిబ్రవరి 02న ప్రేక్షకుల ముందుకు వచ్చి పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. మొదటిరోజు ఈ సినిమా డీసెంట్ కలెక్షన్స్ తీసుకురాగా రెండో రోజు పరుగులు పెడుతుంది. ఈ సినిమా ఫస్ట్ డే వరల్డ్ వైడ్‌గా రూ.2.28 కోట్ల వసూళ్లను రాబట్టిన విషయం తెలిసిందే. అయితే రెండో రోజు కూడా ఈ చిత్రానికి కలెక్షన్స్ పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రెండో రోజు రూ. 2.5 కోట్లు వసూళ్లు రాబట్టినట్లు సమాచారం. మొత్తంగా ఈ చిత్రం రెండు రోజుల్లో రూ.5 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ఇక ఈ రోజు వీకెండ్ కావడంతో అంబాజీపేట మ్యారేజి బ్యాండు కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశం ఉంది. సుహాస్ హెయిర్ సెలూన్ నడిపిస్తూ.. మరోవైపు మ్యారేజి బ్యాండు టీంలో కలిసి పనిచేస్తూ.. శివానీతో లవ్‌లో పడే యువకుడిగా కనిపించాడు.ఈ మూవీలో పుష్ప ఫేం జగదీశ్ ప్రతాప్ బండారి, గోపరాజు రమణ కీలక పాత్రల్లో నటించారు. గీతా ఆర్ట్స్ 2, మహాయణ మోషన్ పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా తెరకెక్కించాయి.

# డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కని కలిసిన మంచు విష్ణు

తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ను టాలీవుడ్ ప్రముఖ నటుడు, మా అధ్యక్షుడు మంచు విష్ణుతో పాటు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని ప్రజా భవన్ చేరుకున్న మంచు విష్ణు భట్టి విక్రమార్క పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఇక ఈ భేటీలో తెలుగు చిత్ర పరిశ్రమకు సంబంధించిన పలు సమస్యలు గురించి చర్చించారు. అనంతరం భట్టిని మంచు విష్ణు సన్మానించారు. ఇక ఈ భేటీలో మంచు విష్ణుతో పాటు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులు నటులు రఘుబాబు, శివ బాలాజీ కూడా పాల్గొన్నారు. కాగా ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# పద్మ విభూషణ్ చిరంజీవిని కలిసిన కన్నడ హీరో శివరాజ్ కుమార్

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి పద్మ విభూషణ్ పురస్కారం దక్కిన విషయం తెలిసిందే. తెలుగు సినీ పరిశ్రమకు చిరు అందించిన సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం పద్మ విభూషణ్ ప్రకటించింది. ఇక మెగాస్టార్‌కు పద్మవిభూషణ్ దక్కడంతో ఫ్యాన్స్‌తో పాటు సినీ సెలబ్రిటీలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఎంతోమంది సెలబ్రిటీలు.. అవార్డ్ ప్రకటన జరగగానే చిరును ఇంటికి వెళ్లి కలిసి వచ్చారు.అయితే తాజాగా కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్ కూడా చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు తెలిపాడు. ఆదివారం ఉదయం హైదరాబాద్‌లోని చిరంజీవి ఇంటికి చేరుకున్న శివన్న మెగాస్టార్‌కు పుష్పగుచ్ఛం ఇచ్చి పద్మవిభూషణ్ రావడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వీరిద్దరూ కలిసి భోజనం చేశారు. అయితే ఈ విషయాన్ని చిరంజీవి సోషల్ మీడియా వేదికగా తెలుపుతూ స్పెషల్ పోస్ట్ పెట్టాడు."నాకు శుభాకాంక్షలు తెలపడానికి శివరాజ్ కుమార్ బెంగళూరు నుంచి రావడం నా మనసుని హత్తుకుంది. తనతో కలిసి సమయం గడపడం, కలిసి భోజనం చేస్తూ రాజ్‌కుమార్‌తో వారి కుటుంబంతో మాకు ఉన్న అనుబంధాలని గుర్తుచేసుకోవడం ఆనందాన్ని ఇచ్చింది". అంటూ చిరు రాసుకోచ్చాడు.



# అక్రమ నిర్మాణం.. దీని పరిస్థితి ఏమిటి.?

- మామూల్లే పరమ అవధిగా టౌన్ ప్లానింగ్ అధికారుల డ్యూటీ
- జిహెచ్ఎంసి నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ సెక్షన్ ఆఫీసర్
- రాజకీయ నాయకుల అండదండలతో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- అక్రమ నిర్మాణాల పై అధికారులు స్పందిస్తారా.? లేక మౌనంగానే ఉంటారా.? - విజిలెన్స్ ఏసీబీ అధికారుల నిర్లక్ష్యం ఎందుకో.?





**మల్కాజిగిరి (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో యథేచ్ఛగా సాగుతున్న అక్రమ నిర్మాణాలను నిర్మూలించడంలో మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలమవుటమే కాదు అడ్డగోలుగా వసూల్ చేస్తూ అక్రమ ఆస్తులు కూడగట్టుకుంటున్నారు అనే ఆరోపణలు జోరు అందుకున్నాయి. ఒకవైపు దర్జాగా అక్రమ నిర్మాణాలు సాగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం దీనిపై స్పందించకపోవడం చూస్తూ ఉంటే భారీగా వసూళ్లు చేసి ఉంటారన్న వాదనకి బలం చేకూర్తునే ఉంది. అడ్డగోలుగా లంచాలకు అలవాటు పడ్డ మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తి సర్కిల్ కే ఒక మచ్చలాగా మారిపోయారు ఎటువైపు చూసినా ఏ డివిజన్లో చూసిన అక్రమ నిర్మాణాలు నిబంధనలకు విరుద్ధంగా కుప్పలు తెప్పలుగా కనిపిస్తున్నాయి. ఇంత భారీ స్థాయిలో అవినీతి జరుగుతున్న కూడా ఉన్నత అధికారులు, అవినీతి నిరోధించే శాఖ కూడా దీనిపై మౌనం వహిస్తోంది అంటే దీని వెనక ఉన్న తాత్పర్యం సాధారణ ప్రజలకు అర్థం కాని పరిస్థితుల్లో ఉంది. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని వినాయక నగర్ 137 వ డివిజన్లోని దీన్ దయాల్ నగర్ లో వెలుస్తున్న ఈ అక్రమ కట్టడం చూస్తే టౌన్ ప్లానింగ్ అధికారులు అవినీతి బాగోతం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. ఒకవైపు నేరేడ్మెట్ డివిజన్ లో అక్రమ నిర్మాణం అనే పేరుతో కూల్చివేయడం జరిగింది కానీ దీనికి మించిన అక్రమ నిర్మాణాలు అనేకం ఉన్న కూడా వాటిపై అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదనే ఆలోచన మల్కాజిగిరి ప్రజలలో కలుగుతోంది. నేరేడ్మెట్ లోని నిర్మాణాన్ని కూల్చివేయడం వెనక రాజకీయ కోణం ఉందనే వాదన బలంగా వినిపిస్తున్న నేపథ్యంలోనే రాజకీయ నాయకులు ఈ అక్రమ నిర్మాణం వెనుక ఉండి దీనిని కాపాడుతున్నారు అనే ఆరోపణలుగా బలంగా ఉన్నాయి. అధికార పక్షమైతే ఒకరకంగా ప్రతిపక్షమైతే మరో రకంగా వ్యవహరిస్తున్న ఈ టౌన్ ప్లానింగ్ అధికారుల శైలిపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. అసలు దీన్ దయాన్ నగర్ లో నిర్మించబడుతున్న ఈ కట్టడానికి అనుమతులు ఉన్నాయా లేక పూర్తిస్థాయిలో అక్రమమేనా అనే విషయంపై అధికారులు స్పష్టత ఇవ్వలేకపోతున్నారు నిజానికి ప్రతి నిర్మాణం వద్ద నిర్మాణం చేపట్టకు ముందు తీసుకున్న అనుమతుల పత్రాలను సంబంధిత నిర్మాణాల వద్ద ప్రదర్శించాలి. కానీ ఇలా ప్రదర్శిస్తే అక్రమ నిర్మాణాలకు చెక్ పడుతుందనే భయంతో యజమానులు నిర్మాణాల వద్ద పర్మిషన్ పత్రాలను కూడా ప్రదర్శించడం లేదు. దీనిపై కూడా టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఇంత భారీ స్థాయిలో అక్రమ నిర్మాణాలు సాగుతూ ప్రభుత్వాదాయానికి భారీ మొత్తంలో గండి పడుతున్న కూడా విజిలెన్స్ శాఖ కూడా వీటిపై దృష్టి సాధించకపోవడం వెనక భారీ కుట్ర ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రతి శాఖకు నెలవారి మామూళ్లు అందుతున్న కారణంగానే ఏ శాఖ కూడా ఇలాంటి అవినీతి అధికారులపై స్పందించడం లేదని సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి. కేవలం అక్రమ నిర్మాణాలే కాకుండా ఎప్పుడో కట్టిన ఇళ్ళకి కూడా నూతన అనుమతులు విచ్చలవిడిగా ఇస్తున్నారని మల్కాజిగిరి టౌన్ ప్లానింగ్ అధికారులపై ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఏది ఏమైనా నేరేడ్మెట్ డివిజన్ లోని అక్రమ కట్టడాన్ని కూల్చడంలో అధికారులు చూపించిన ఉత్సాహం మరి ఈ అక్రమ కట్టడంపై చూపుతారా.? లేక రాజకీయ నాయకుడు దీని వెనుక ఉన్నాడని మౌనం వహిస్తారా.? అనే ప్రశ్నకు సమాధానం అధికారులు స్పందించే తీరుపై ఆధారపడి ఉంటుంది. కేవలం అధికార పార్టీ నాయకుల చేతిలో కీలుబొమ్మలు లాగా కొందరు అధికారులు పనిచేస్తున్నారని ఇప్పటికే మల్కాజిగిరి సర్కిల్ అధికారులపై ముద్ర ఉంది మరి ఈ ముద్రను అలాగే కొనసాగిస్తారా లేక ఇలాంటి అక్రమ నిర్మాణాల పై కూడా చర్యలు తీసుకుని ఆ ముద్ర తొలగించుకుంటారో వేచి చూడాల్సి ఉంది.

# సీఎం జగన్ అర్జునుడితో పోల్చుకోవడం హాస్యాస్పదం

- టీడీపీ, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్న పవన్ కల్యాణ్

**అమరావతి (ప్రశ్న న్యూస్)** సీఎం జగన్ తనను తాను అర్జునుడిలా పోల్చుకోవడం హాస్యాస్పదంగా ఉందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. మచిలీపట్నం ఎంపీ బాలశౌరి జనసేనలో చేరిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘అర్జునుడు ఆడపడుచుల్ని రక్షించాడు కానీ, ఎప్పుడూ తూలనాడలేదు. సొంత చెల్లి గురించి నీచంగా మాట్లాడుతుంటే ప్రోత్సహించే వ్యక్తి జగన్. సొంత బాబాయిని చంపేసిన నిందితుల్ని వెనకేసుకొస్తాడు. వివేకా కుమార్తె సునీత తనకు రక్షణ లేదని చెబుతున్నా పట్టించుకోడు. అలాంటి వ్యక్తి అర్జునుడితో పోల్చుకుంటున్నాడు. మేమంతా కౌరవులలాగా జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. ప్రస్తుతం నడుస్తున్నది కలియుగం ఇక్కడ అర్జునులు ఉండరు, కృష్ణులు ఉండరు. నేను పవన్, ఆయన జగన్ మాత్రమే. ఇష్టానుసారం హిందూ పురాణాల్లోని వ్యక్తుల పేర్లను రాజకీయాలకు వాడుకోవడం మంచిది కాదు. మీది వైసీపీ, మాది జనసేన ఎవరు మంచి చేస్తారో ప్రజలే నిర్ణయిస్తారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ – జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం.’ అని పవన్ పేర్కొన్నారు.




## వైసీపీపై విమర్శలు..

‘నన్ను ఎన్ని వ్యక్తిగత విమర్శలు చేసినా, నోటికొచ్చినట్లు తిట్టినా నేను స్పందించకపోవడానికి కారణం ఉంది. ఇప్పటికే రాజకీయాల పట్ల ఒక రకమైన ఏహ్యాభావం యువతలో ఉంది. నేను కూడా నోటికి వచ్చినట్లు మాట్లాడితే ఒక తరానికి రాజకీయాల మీద విరక్తి, విసుగు పుడుతుంది. ఈ కారణంతోనే హుందా రాజకీయాలు చేయాలని, హుందాగా మాట్లాడాలనే నా కోపాన్ని, ఆవేశాన్ని నాలోనే దాచుకుంటాను. దిగజారి రాజకీయాలు చేయడంలో వైసీపీ ముందుంది. గతంలో రాజకీయాలు వెగటుగా ఉన్నా కొన్ని మంచి సంప్రదాయాలు ఉండేవి. వైసీపీ వచ్చాక రాజకీయాలు దిగజారిపోయాయి. దేశంలోనే వైసీపీ దిగజారుడు రాజకీయాలు చూసి ఇతర రాష్ట్రాల నాయకులు ముక్కున వేలు వేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ పరిస్థితిని వైసీపీ నాయకులు కావాలనే తీసుకొచ్చారు.’ అని పవన్ అన్నారు.

## ప్రజా కూలీ అని పిలవండి..

పదవులపై తనకు ఎప్పుడూ ఆశ లేదని అడ్డదారులు తొక్కి అడ్డగోలుగా సంపాదించాలని తాను ఎప్పుడూ అనుకోలేదని పవన్ తెలిపారు. ‘నన్ను పవర్ స్టార్ అని పిలిస్తే అంతగా నచ్చదు. పవర్ స్టార్ అనే కంటే ప్రజా కూలీ అని పిలిస్తే చాలా ఆనందిస్తాను. నాకు మొదటి నుంచి ఆశలు, భయాలు లేవు. ప్రజలకు బలంగా నిలబడాలన్న ఆకాంక్షే నడిపిస్తోంది. పార్టీని ఓ ఉన్నతమైన లక్ష్యంతో, సంకల్పంతో ముందుకు తీసుకువెళ్తున్నాను.’ అని చెప్పారు. జనసేనలోకి ఎంతో అనుభవం ఉన్న నాయకులు శ్రీ వల్లభనేని బాలశౌరి రావడం ఆనందంగా ఉందని అన్నారు.

## జగన్ అబద్ధాలకు అంతు లేదు..

‘రాష్ట్రం అంతా సిద్ధం సిద్ధం అంటూ పోస్టర్లతో వైసీపీ హంగామా చేస్తోంది. దేనికి సిద్ధమో? ఎందుకు సిద్ధమో? ఎవరికి అంతుపట్టడం లేదు. జగన్ చెప్పినన్ని అబద్ధాలు బహుశా ఎవరూ చెప్పి ఉండరు. సీపీఎస్ రద్దు, జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, మద్య నిషేధం ఇలా చెప్పుకుంటూపోతే జగన్ అబద్ధాల లిస్టుకు అంతే ఉండదు. లక్షల మందిని కూడగట్టి ప్రజలను ఇబ్బంది పెట్టి సభలు చేస్తున్నారు. ఇంటర్మీడియెట్ పరీక్షలను రద్దు చేసి విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడుతూ సభలు పెడుతున్నారు. మేము కూడా ఎన్నికల సంగ్రామంలో దిగబోతున్నాం. రోజు మీకు సవాల్ విసురుతాం. మీరు జవాబు చెప్పలేని ప్రశ్నలు సంధిస్తాం. మీరు సిద్ధంగా ఉంటే అంతులేని భయాన్ని ఇస్తాం. సిద్ధంగా ఉండండి. నేను కూడా అన్నిటికి సిద్ధమై రాజకీయాల్లోకి వచ్చాను. ఒక నిర్ణయం తీసుకున్నాను అంటే చావో రేవో తేల్చుకుంటాను.’ అని స్పష్టం చేశారు.

## ప్రతి సీటూ గెలవాలి..

‘2024 సార్వత్రిక ఎన్నికల్లో జనసేన – తెలుగుదేశం పార్టీల బలమైన ప్రజా ప్రభుత్వం రాబోతోంది. విజయం తేలికగా కాదు. బలమైన పోరాటం అవసరం. శత్రువు ఎన్ని మోసాలతో అయినా మళ్లీ అధికారంలోకి రావడానికి పన్నాగాలు పన్నుతాడు. జగన్ మోసాలను జయించి విజయం సాధించాలి. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో విజయం సాధించి అసెంబ్లీలో జనసేన బలమైన పాదముద్ర ఉంటుంది. నేను సైలెంటుగా ఉన్నాను అంతా నిస్తేజంగా ఉందని జనసైనికులు, వీర మహిళలు అనుకోవద్దు. ప్రతి మౌనం వెనుక బలమైన వ్యూహం దాగి ఉంటుంది. వచ్చే ఎన్నికల్లో జనసేన పోటీ చేసే ప్రతి చోట కచ్చితంగా గెలుపు ఉండాలనే లక్ష్యంతోనే ప్రణాళికలు ఉంటాయి. ఎట్టి పరిస్థితుల్లో పోటీ చేసిన దగ్గర గెలిచి తీరాల్సిందే. జగన్ దుర్మార్గం మళ్లీ వస్తే రాష్ట్రాన్ని రక్షించడం అసాధ్యం. ఐదేళ్లలోనే రాష్ట్రం పరిస్థితి ఇంత దిగజారిపోతే మరోసారి జగన్ వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. పార్టీ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడండి. స్థానిక సంస్థల స్థాయి పదవులు నుంచి రాష్ట్ర స్థాయి పదవులు వరకు అందరికీ శ్రమకు తగిన గుర్తింపు ఉంటుంది. ఎవరినీ మరిచిపోయేది లేదు. ఎవరికీ అన్యాయం జరగదు. పడిన ప్రతీ కష్టానికీ తగిన గౌరవం ఇచ్చే బాధ్యత నాది. మరోసారి దుర్మార్గ పాలన రానీయకుండా సమష్టిగా పనిచేసి ప్రజా పాలనకు పునాదులు వేద్దాం’ అని జనసేనాని పిలుపునిచ్చారు.

### పద్మ అవార్డుకు ఎంపికైనవారికి

# సీఎం రేవంత్ గుడ్ న్యూస్

- పద్మ పురస్కార గ్రహీతలకు ప్రభుత్వం సత్కారం
- తొలిసారి ఇలా జరిగిందని నటుడు చిరంజీవి హర్షం
- ప్రభుత్వం తరపున నగదు అందజేసిన ముఖ్యమంత్రి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులకు ఎంపికైన తెలుగువారిని తెలంగాణ ప్రభుత్వం ఆదివారం సత్కరించింది. హైదరాబాద్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహా ఇతర మంత్రులు హాజరయ్యారు. పద్మ అవార్డు గ్రహీతలను సన్మానించిన ముఖ్యమంత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షల నగదును వారికి అందజేశారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటించిన పద్మ అవార్డుల్లో ఏపీ, తెలంగాణకు చెందిన ఎనిమిది మందిని ఎంపిక చేసింది. వీరిలో మాజీ ఉప-రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, సినీనటుడు మెగాస్టార్ చిరంజీవికి పద్మవిభూషణ్ ప్రకటించింది. చిందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్య, స్థపతి వేలు ఆనందాచారి, బుర్రవీణ కథకుడు దాసరి కొండప్ప, కవి కూరెళ్ల విఠలాచార్య, సంగీత కళాకారుడు కేతావత్ సోమాలాల్, సంగీత నాటక కళాకారిణి ఉమామహేశ్వరికి పద్మశ్రీ వరించాయి. ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ చాలా సంతోషం వ్యక్తం చేశారు. అవార్డులను ప్రకటించిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, సత్కరించడం ఇదే తొలిసారని చిరంజీవి అన్నారు. ప్రభుత్వం తమను సత్కరించడం అవార్డు పొందడం కంటే సంతోషాన్నిచ్చిందని వ్యాఖ్యానించారు. కాగా, చిరంజీవిని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి శనివారం కలిసి పద్మవిభూషణ్ అవార్డు రావడంపై శుభాకాంక్షలు తెలియజేసిన విషయం తెలిసిందే. అవార్డు ప్రకటన సందర్భంగా చిరంజీవి విందు ఏర్పాటు చేయగా సీఎం రేవంత్ హాజరై శుభాకాంక్షలు తెలిపారు. చిరంజీవికి అవార్డు రావడం మనందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి కొనియాడారు.

### వనమూలికా వైద్యులు సుదర్శన్ ముదిరాజ్‌కు

# ఘన సన్మానం

- అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా
- 50వేల పై మంది క్యాన్సర్ రోగులకు ప్రాణదాతగా నిలిచిన సుదర్శన్ ముదిరాజ్
- పలు రకాల వ్యాధులకు ఉచిత వైద్యం ఇస్తున్న వైనం







**శంషాబాద్ (ప్రశ్న న్యూస్)** అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా వనమూలికా వైద్యులు సుదర్శన్ ముదిరాజ్ ను పలువురు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుదర్శన్ ముదిరాజ్ సేవలు ఎంతో అద్భుతమని ఇప్పటివరకు దాదాపు 50 వేల మంది క్యాన్సర్ రోగులను బాగు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. మొక్కలు, వృక్షాల ఆకులతో క్యాన్సర్ వ్యాధిని పూర్తిగా నయం చేయడం ఆయన ప్రత్యేకత అన్నారు. ఎంతోమంది ప్రాణ అపాయ స్థితిలో ఉన్న రోగులకు ఆయన అండగా ఉండి ఓపికతో వైద్యం అందించి వాళ్లకు ప్రాణదాతగా నిలిచారని పేర్కొన్నారు. అడవి శాఖ అధికారులు అనుమతి ఇస్తే చాలామంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు మంచి వైద్యం అందుతుందని క్యాన్సర్ నివారణకు సంబంధించిన వనమూలికలు అడవులలో మాత్రమే లభ్యమవుతాయని తెలిపారు.

### షర్మిలకు మద్దతుగా

# రాహుల్ గాంధీ ట్వీట్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్):** మహిళలను అవమానించడం, వారిపై మాటల దాడి చేయడం నీచమైన పనంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ చీఫ్ రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఇలాంటి పనిని కేవలం పిరికిపందలు చేస్తారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ చీఫ్ వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలపై సోషల్ మీడియా వేదికగా దాడులు జరగడం, చంపేస్తామంటూ బెదిరింపులకు పాల్పడడంపై రాహుల్ గాంధీ స్పందించారు. ఆదివారం ఆయన ఈమేరకు ట్వీట్ చేశారు. మహిళలను కించపరచడం, బెదిరించడం పిరికిపందల చర్య అని, దురదృష్టవశాత్తూ శక్తిహీనులకు ఇదొక ఆయుధంగా మారిందని రాహుల్ గాంధీ చెప్పారు. వైఎస్ షర్మిల, వైఎస్ సునీతలపై సోషల్ మీడియాలో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వారిద్దరికీ కాంగ్రెస్ పార్టీతో పాటు తాను కూడా అండగా నిలబడతానని రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588